



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, బుధవారం 30-12-2020 | VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 95 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి

### మరో శుభకార్యానికి ఈరోజు శ్రీకారం చుట్టాం

### వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ పథకం మూడోవిడత నిధులు

### రైతులకు మంచి ధరలు రావాలనేదే మా లక్ష్యం

**ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి**



అమరావతి: రైతుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వారికి మరో కానుక అందించింది. అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో మంగళవారం రూ.1,766 కోట్లను జమచేసింది. వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్ పథకం మూడోవిడత నిధులు, అక్టోబరులో వచ్చిన నివర్ తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ) కింద ఇస్తామన్న నిధుల్ని ప్రభుత్వం జమచేసింది. వైఎస్సార్ రైతుభరోసా-పీఎం కిసాన్ మూడోవిడత కింద రూ.1,120 కోట్లు, నివర్ తుపాను కారణంగా దెబ్బతిన్న వ్యవసాయ, ఉద్యాన పంటల రైతులకు పెట్టుబడి రాయితీ కింద రూ.646 కోట్లను చెల్లిస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పేర్కొన్నారు. కంప్యూటర్‌లో మీట నొక్కి చెల్లింపుల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరో శుభకార్యానికి ఈరోజు శ్రీకారం చుట్టాం. రైతుల ఖాతాల్లో రూ.1,766 కోట్లు జమ చేస్తున్నాం. మూడో విడత రైతు భరోసాగా రూ.1,120 కోట్లు, నివర్ తుపాను పరిహారం కింద రూ.646 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేస్తున్నాం. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుంది. రైతులకు మంచి ధరలు రావాలనేదే మా లక్ష్యం. గత ప్రభుత్వం రూ.87,612 కోట్లు రైతుల రుణాలు మాఫీ చేస్తానని చెప్పి రైతులను నిలువునా ముంచింది. కేవలం రూ.12 కోట్లు కూడా ఇవ్వలేదని స్వయంగా ఆర్బీఐ చెప్పింది. ధాన్యం, విత్తనం, ఇన్సూరెన్స్, విద్యుత్ బకాయిలు, సున్నా వడ్డీ రుణాలు ఎగ్గొట్టారు. గత ప్రభుత్వం పెట్టిన బకాయిలను కూడా చెల్లించాం. గత ప్రభుత్వంలో ఆత్మహత్య చేసుకున్న 434 కుటుంబాలకు సాయం చేశాం. వైఎస్సార్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద రూ.13,101 కోట్లు అందించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలకు రూ,13,500 ఇస్తున్నాం. కౌలు రైతులకు, అటవీ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు సాయం చేశాం.

గత ప్రభుత్వం పెట్టిన సున్నా వడ్డీ బకాయిలు రూ.904 కోట్లు తీర్చాం. వైఎస్సార్ సున్నా వడ్డీ కింద ఈ ఖరీఫ్‌కు రూ.510 కోట్లు ఇచ్చాం. వైఎస్ఆర్ ఉచిత పంటల బీమా కోసం రూ.1,968 కోట్లు చెల్చించాం. భారీ వర్షాలు, తుపాను పరిహారం రూ.1,038 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చాం. గత ప్రభుత్వం పెట్టిన ధాన్యం సేకరణ బకాయిలు రూ.960 కోట్లు చెల్లించాం. ఉచిత విద్యుత్, ఆక్వా రైతుల బాగు కోసం రూ.17,430 కోట్లు ఖర్చు చేశాం. ఉచిత విద్యుత్ పగటి పూట ఇవ్వడం కోసం రూ.1700 కోట్లు వెచ్చించాం. విత్తనాల సబ్సిడీ కింద రూ.383 కోట్ల బకాయిలు కూడా చెల్లించాం. అధికారంలోకి రాగానే శనగ రైతులకు రూ.300 కోట్లు బోనస్ ఇచ్చాం. రైతుల కోసం 18 నెలల కాలంలో రూ.61,400 కోట్లు వెచ్చించాం.

రైతులకు ఉచిత విద్యుత్ శాశ్వత ప్రాతిపదికన ఇవ్వడానికి..10వేల మెగావాట్ల సోలార్ ప్రాజెక్ట్‌కు టెండర్లను పిలిచాం. విత్తనం నుంచి అమ్మకం వరకు రైతుకు తోడుగా ఉంటున్నాం. గ్రామాల్లో గోడౌన్లు, ప్రైమరీ ప్రాసెసింగ్ సెంటర్లు, జనతాబజార్లు.. నియోజకవర్గ స్థాయిలో సెకండరీ

తరువాయి 2లో..

## నేడు విజయనగరం జిల్లాలో సీఎం జగన్ పర్యటన

### గుంకలాంలో పట్టాలు పంపిణీ, ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించనున్న సీఎం



విజయనగరం: 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' కార్యక్రమంలో భాగంగా నేడు విజయ నగరం జిల్లాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. గుంకలాంలో భారీ కాలనీలో పట్టాలు పంపిణీ, ఇళ్లనిర్మాణ పనులను సీఎం ప్రారంభించ నున్నారు. సీఎం వైఎస్ జగన్.. బుధవారం ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నుంచి బయలుదేరి, 11:15 గంటలకు గుంకలాం చేరుకోనున్నారు. పైలాన్ ఆవిష్కరణ అనంతరం ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనున్నారు. మధ్యాహ్నం 2.45 గంటలకు తిరిగి తాడేపల్లి నివాసానికి చేరుకోనున్నారు. విజయనగరం నియోజక వర్గంలోని విజయనగరం రూరల్ మండలం గుంకలాం వద్ద 397.36 ఎకరాల్లో 12,301 మంది లబ్ధిదారుల కోసం భారీ లే అవుట్‌ను సిద్ధం చేశారు. రూ.4.37 కోట్లతో లే అవుట్‌ను ప్రభుత్వం అభివృద్ధి చేసింది. పేదలకు స్థలాలు ఇచ్చేందుకు గానూ ప్రభుత్వం.. 428 మంది రైతుల నుంచి 101.73 కోట్ల రూపాయలతో భూమిని కొనుగోలు చేసింది. మొత్తంగా విజయనగరం జిల్లాలో 1,08,230 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం ఇళ్లపట్టాలు పంపిణీ చేస్తోంది. దీనిలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65,026 మంది, పట్టణ ప్రాంతాలకు చెందిన 43,204 మంది లబ్ధిదారులు వున్నారు.

పేదలకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు ప్రభుత్వం మొత్తం 1,164 లేఅవుట్‌లను సిద్ధం చేసింది. వీటిని అభివృద్ధి చేసేందుకు రూ.10.19 కోట్లు ఖర్చు చేసింది.

## విజయవాడలో కొత్త సంవత్సర వేడుకల్లేవ్!

### అనుమతి లేదన్న సీపీ బత్తిన శ్రీనివాసులు

విజయవాడ: నూతన సంవత్సర వేడుకలకు విజయవాడలో అనుమతులు లేవని నగర పోలీస్ కమిషనర్ బత్తిన శ్రీనివాసులు వెల్లడించారు. ఇంట్లోనే కొత్త సంవత్సర వేడుకలు జరుపుకోవాలని నగర ప్రజలకు సూచించారు. రాష్ట్రంలో కొవిడ్ రెండో దశ, కరోనా కొత్త రకం స్ట్రెయిన్ వ్యాప్తి దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ చెప్పారు. నగరంలోని బందరు రోడ్డులో జనాలు గుమిగూడడం, రోడ్లపై కేక్ కోయడం లాంటివి నిషేధించినట్లు తెలిపారు. 31న రాత్రి 10గంటల్లోగా నగరంలోని వ్యాపార సంస్థలు, దుకాణాలు మూసివేయాలని ఆదేశించారు. హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు, ఇతర సంస్థల్లోనూ ఎలాంటి వేడుకలను నిర్వహించకూడదన్నారు.

## పార్టీపై రజనీకాంత్ సంచలన ప్రకటన



చెన్నై: తమిళ సూపర్ స్టార్ రజనీకాంత్ తన రాజకీయ అరంగేట్రంపై సంచలన ప్రకటన చేశారు. అనారోగ్య కారణాల దృష్ట్యా పార్టీ పెట్టట్లేదని తలైవా నేడు స్పష్టం చేశారు. అయితే రాజకీయాలతో సంబంధం లేకుండా తన ప్రజాసేవ కొనసాగుతుందని వెల్లడించారు. ఈ మేరకు ట్విటర్ వేదికగా అభిమానులకు మూడు పేజీల లేఖ విడుదల చేశారు.

**ఆత్మీయుల సూచనతో..**

'ప్రస్తుత కొవిడ్ పరిస్థితుల్లో పార్టీ ప్రారంభించకూడదని నిర్ణయించుకున్నా. ఆరోగ్యం ప్రాధాన్యమని ఆత్మీయులు సూచించారు. ఎంతో భారమైన హృదయంతో ఈ నిర్ణయం ప్రకటిస్తున్నా. ఇటీవల అనారోగ్య బారినపడటాన్ని దేవుడి సూచనగా భావిస్తున్నా. ఎన్నో జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ ఇటీవల 120 మంది ఉన్న మా చిత్రబృందంలో కొందరు కరోనాకు గురయ్యారు. అలాంటిది నేను ఎన్నికల బరిలోకి దిగితే లక్షల మంది జనం మధ్యలోకి వెళ్లాలి. ప్రస్తుతం నా ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా నేను సాహసం చేయలేను. ప్రజలను ఇబ్బందుల్లో పెట్టలేను. కేవలం సోషల్‌మీడియా ప్రచారంతో ఏ పార్టీ కూడా గెలువలేదు. అయితే నిజం మాట్లాడటానికి ఎప్పుడూ వెనుకాడను. రాజకీయాలతో సంబంధం లేకుండా నా ప్రజాసేవ నిరంతరం సాగుతోంది' అని రజనీ లేఖలో పేర్కొన్నారు. తన నిర్ణయం అభిమానులను విపరీతంగా బాధపెట్టి ఉండొచ్చని, అందుకు తాను క్షమాపణలు చెబుతున్నట్లు తెలిపారు.

ఇటీవల రజనీ అనారోగ్యానికి

తరువాయి 2లో..

## నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి చేయండి

- రానున్న అయిదేళ్లలో బృహత్తర ప్రణాళికలు రూపొందించండి
- విద్యుత్ శాఖ అధికార్లతో జరిగిన వర్క్ షాప్ లో ఇంధన శాఖ కార్యదర్శి శ్రీకాంత్



విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలో భవిష్యత్ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన ప్రాజెక్టులపై ఏపీ ట్రాన్స్కో, ఏపీఈడిసిఎల్ ఐదు జిల్లాల అధికారులతో రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి, ఏపీట్రాన్స్కో సీఎండి నాగులాపల్లి శ్రీకాంత్ ఏపీఈడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో మంగళవారం వర్క్ షాప్ నిర్వహించారు. తొలుత సర్కిల్ పనితీరు ప్రగతికి సంబంధించి జిల్లాలవారీగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాల సూపరెంటెండెంట్ ఇంజనీర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఇంధన శాఖ కార్యదర్శికి వివరించారు. ఈ సందర్భంగా నాగులాపల్లి శ్రీకాంత్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో విద్యుత్ సరఫరా పంపిణీ సామర్థ్యాలను, గరిష్ట డిమాండ్ లను దృష్టిలో ఉంచుకొని వినియోగదారులకు నిరంతరాయ నాణ్యమైన విద్యుత్ ను అందించేందుకు వచ్చే ఇదేళ్లకు అవసరమైన మౌళిక సదుపాయాలకు కావలసిన బృహత్తర ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు అనుగుణంగా సబ్ స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచుకోవడం, సబ్ స్టేషన్ల

తరువాయి 2లో..

## కరోనా కొత్త స్ట్రెయిన్‌పై ఏపీ అప్రమత్తం

### వైద్యారోగ్య శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్

విజయవాడ: కొత్త వైరస్ స్ట్రెయిన్‌పై అప్రమత్తంగా ఉన్నామని వైద్యారోగ్య శాఖ కమిషనర్ కాటమనేని భాస్కర్ తెలిపారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజమండ్రికి చెందిన మహిళకు మాత్రమే స్ట్రెయిన్ వచ్చిందని స్పష్టం చేశారు. ఆమెతో సన్నిహితంగా ఉన్న కుమారుడికి నెగిటివ్ వచ్చిందన్నారు. యూకే నుంచి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చినవారు 1423 మంది కాగా, వారిలో 1406 మందిని ట్రేస్ చేశామని పేర్కొన్నారు. 1406 మందికి ఆర్టీపీసీఆర్ పరీక్షలు చేయగా, 12 మందికి పాజిటివ్‌గా నిర్ధారణ అయ్యిందన్నారు. 1406 మందితో ప్రైమరీ కాంటాక్ట్ అయిన 6,364 మంది గుర్తించామని, వారందరికీ పరీక్షలు చేయగా 12 మందికి పాజిటివ్‌గా తేలిందన్నారు. మొత్తం 24 పాజిటివ్ కేసుల శాంపిళ్లను సీసీఎంబీకి పంపించామని తెలిపారు. రాజమండ్రికి చెందిన మహిళకు మాత్రమే స్ట్రెయిన్ వచ్చిందని నిర్ధారణ అయ్యిందని, మిగిలిన 23 మంది రిపోర్ట్స్ రావాల్సి ఉందని కాటమనేని భాస్కర్ పేర్కొన్నారు.






## ఇంగ్లాండ్ నుండి వచ్చిన ప్రయాణికులకు కరోనా పరీక్షలు

### జిల్లా కలెక్టర్ వినయ్ చంద్



విశాఖపట్నం : నవంబర్ 28వ తేదీ నుండి డిశంబరు 25వ తేదీ వరకు ఇంగ్లాండ్ (UK) నుండి విశాఖపట్నం వచ్చిన విమాన ప్రయాణీకులకు కరోనా పరీక్షలు నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ తెలిపారు.

మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంగ్లాండ్ నుంచి జిల్లాకు రెండు విడతలుగా 216 మంది ప్రయాణికులు వచ్చారని వారిలో 209 మందిని గుర్తించామన్నారు. ఏడుగురు ప్రయాణికులు జిల్లా నుండి బయటకు వెళ్లిపోయారని తెలిపారు. వారిలో 192 మందికి కరోనా నెగిటివ్ వచ్చిందని 17 మంది రిజల్ట్ రావాల్సి ఉందని చెప్పారు. అదేవిధంగా ఈ ప్రయాణికులతో సన్నిహితంగా మెలిగిన 580 మందికి పరీక్షలు నిర్వహించగా వారిలో 390 మందికి నెగిటివ్ వచ్చిందన్నారు. 190 మందికి సంబంధించిన రిపోర్టులు రావలసి ఉన్నాయని వెల్లడించారు.

వీరిలో ఎవరికైనా పాజిటివ్ వచ్చినట్లయితేబీన్యూస్ట్రైన్ సార్స్ నిర్ధారణకు వారి ముందుగా హైదరాబాద్ సిసిఎంబి ల్యాబ్ కు పంపిస్తారని, తర్వాత పూర్తి స్థాయి పరీక్షలకు పూణే పంపించాల్సి ఉంటుందని వివరించారు.

## చాకిపల్లి చెరుకు తోటలో

# స్వల్ప అగ్నిప్రమాదం

చోడవరం : మండలంలోని చా కి పల్లి గ్రామంలో మంగళ వారం స్వల్ప అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన లక్కరాజు తాతల కు చెందిన చెరకు తోట వద్ద విద్యుత్ తీగల నుండి నిప్పురవ్వలు ఎగిసి పడటంతో చెరుకు తోట కు నిప్పు అంటుకుంది. అక్కడే ఉన్న స్థానికులు గమనించి, స్పందించి వ్యవసాయ మోటార్ సహాయంతో నీటిని వెదజల్లి మంటలు అదుపులోకి తీసుకు రావడంతో నష్ట తీవ్రతను తగ్గించగలిగారు.

ఈ ప్రమాదంలో సుమారు 2 టన్నుల చెరకు అగ్నికి ఆహుతి అయిందని బాధితుడు తెలిపారు.

విద్యుత్ వైర్లు బాగా క్రిందకు ఉండటంతో చెరకు తోటల్లో అగ్ని ప్రమాదాలకు కారణమవుతున్నాయని, విద్యుత్ అధికారులకు సమస్య వివరించినా స్పందించడం లేదని వాపోయారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానిక రైతులు కోరుతున్నారు.



చాకీపల్లి లో స్వల్పంగా దగ్ధమైన చెరుకు తోట

# రిమ్స్ విద్యార్థుల ప్రతిభ

శ్రీకాకుళం : శ్రీకాకుళం ప్రభుత్వ వైద్య కళాశాల (రిమ్స్)లో మొదటి ఎం.బి.బి.ఎస్ బ్యాచ్ (2008) విద్యార్థులు సూపర్ స్పెషాలిటిలో డి.ఎం సీట్లు సాధించడంలో హవా కొనసాగించారని ప్రభుత్వ వైద్య కళాశాల సూపరింటిండెంట్ డా.ఏ.కృష్ణమూర్తి తెలిపారు. ఈ మేరకు మంగళ వారం ఒక ప్రకటన విడుదల చేస్తూ నీట్ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించారని ఆయన పేర్కొన్నారు.

డా.పల్లి షర్మిల సికింద్రాబాద్ గాంధీ మెడికల్ కళాశాలలో ఎండోక్రినాలజిలో డి.ఎం సీట్ పొందగా, డా.యమునా రాణి గుంటూరు వైద్య కళాశాలలో న్యూరాలజి విభాగంలోను, డా.త్రిమూర్తులు లక్నోలోని ఎస్.జి.పి.జి.సంస్థలో క్రిటికల్ కేర్ విభాగంలోను,

డా.లక్ష్మి నారాయణ విశాఖపట్నం మహాత్మ గాంధీ కేన్సర్ ఆసుపత్రిలో సర్జికల్ ఆంకాలజీ విభాగంలోను డి.ఎం సీట్లు సాధించారని తెలియజేస్తూ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

మరిన్ని మంచి విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## పూడిమడకలో ఇంటిస్థలాలను పరిశీలించిన తహశీల్దార్



అచ్యుతాపురం : మండలంలో మత్స్యకార గ్రామమైన పూడిమడకలో పేదలకు ఇచ్చే ఇంటిస్థలాలను తహశీల్దార్ రాంబాయి మంగళవారం పరిశీలించారు . అంతకుముందు గ్రామ సచివాలయంలో వాలంటీర్లతో ఇంటిస్థలాల అర్హులపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటిస్థలాలకు అర్హత కలిగిన నిరుపేదలను క్షేత్రస్థాయిలో వాలంటీర్లు గుర్తించాలన్నారు . జనవరి 4 న ఇళ్లపట్టాలా పంపిణి కార్యక్రమం సక్రమంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమణ ,కార్యదర్శి కె వి శ్రీనివాసరావు , వైసిపి నాయకులు చేపల వెంకటరమణ , పోలవరపు పారునాయుడు , అర్దాల రాము , గంగిరి రవి , సూరాడ ధనరాజు , మేరుగు చిన్న , ఎరిపల్లి మహాలక్ష్మి , హౌసింగ్ సిబ్బంది , సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## నాయీ బ్రాహ్మణ సంక్షేమానికి కృషి చేస్తాం



విశాఖపట్నం :బీసీలకు అత్యున్నత గౌరవాన్ని కట్టబెట్టి ప్రభుత్వ పాలనలో భాగస్వాములను చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర నాయీబ్రాహ్మణ వెల్ఫేర్ అండ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్ సిద్దవటం యానాదయ్య పేర్కొన్నారు .ఈమేరకు నాయీ బ్రాహ్మణ చైర్మన్ గా భాద్యతలు స్వీకరించి తొలిసారిగా నగరానికి వచ్చిన ఆయన మద్రిపాలెం జాతీయ రహదారి వద్ద సంఘం కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గత ప్రభుత్వం నాయీబ్రాహ్మణులను అవమాన పరిస్తే జగన్ సర్కార్ అత్యున్నత గౌరవం కట్టబెట్టింద ని పేర్కొన్నారు. నాయీబ్రాహ్మణుల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన అజెండాగా పనిచేస్తున్నామని చెప్పారు. దేవాలయాల్లో పనిచేస్తున్న క్షురకులు, వాయిద్య కళాకారుల ఉద్యోగ భద్రతకు కృషి చేస్తామని చెప్పారు. త్వరలోనే 20 వేల కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేసేందుకు సీఎం అంగీకారం తెలిపారని వెల్లడించారు. కార్పొరేట్ సెలూన్ లకు ధీటుగా తమ సామాజిక వర్గంలో కులవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న వారికి వృత్తి నైపుణ్య శిక్షణ ఇచ్చి వారిని ఆర్ధికంగా బలోపేతం చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. గత ప్రభుత్వం ఆదరణ పథకంతో చేసిందేమీ లేదని విమర్శించారు. తమ ప్రభుత్వ హాయాంలో 10 వేల రూపాయల సాయమందించి నాయీబ్రాహ్మణులను ఆదుకుందని,తనపై ఉంచిన భాద్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తామని యానాదయ్య తెలిపారు.ఈ మేరకు ఆయనకు నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు పూలమాలతో ,దుశ్శాలువతో ఘనంగా సత్కరించి అభినందించారు కార్యక్రములో లిఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ కార్పరేషన్ డైరెక్టర్ వెంపటాపు నూకరాజు ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి నరవ పైడిరాజు అర్బన్ అధ్యక్షులు చల్లపల్లి అప్పలరాజు రాష్ట్ర కార్యదర్శి దేవగుప్త రమేష్ కె వెంకటరావు అర్బన్ కార్యదర్శి జి సన్యాసిరావు తదితరులు పాల్గున్నారు.

## నేడు గ్రంధాలయ సంస్థ

# సర్వసభ్య సమావేశం

- కార్యదర్శి కె. కుమార్‌రాజ

శ్రీకాకుళం : జిల్లా గ్రంధాలయ సంస్థ సర్వసభ్య సమావేశాన్ని నేడు నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కె.కుమార్ రాజ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 30వ తేదీ ఉదయం 10.30గం.లకు సంయుక్త కలెక్టర్ (విడబ్ల్యుయస్ అండ్ డి) మరియు జిల్లా గ్రంధాలయ సంస్థ పర్సన్ ఇన ఛార్జ్ వారి క్యాంపు కార్యాలయంలో నిర్వహించబడుతుందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో 2020-21 సం.నకు నూతన పుస్తకాలు కొనుగోలు, జిల్లా కేంద్ర గ్రంధాలయం, జిల్లా గ్రంధాలయ సంస్థ మరియు అన్ని శాఖా గ్రంధాలయాలకు అవసరమైన ఫర్నిచర్, కంప్యూటర్లు, ఎయిర్ కండీషనర్లు కొనుగోలు, జిల్లా కేంద్ర గ్రంధాలయం అదనపు భవన నిర్మాణం, జిల్లా కేంద్ర గ్రంధాలయం కాంపౌండ్ వాల్ , ఆమదాలవలస శాఖ గ్రంధాలయం మరామ్మతులు వంటి పనులు ప్రతిపాదనలు ఆమోదం కొరకు చర్చించడం జరుగుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు.

## నేడు జాతీయ

# వినియోగదారుల వేడుకలు

-సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్

శ్రీకాకుళం : జాతీయ వినియోగదారుల వారాంతపు వేడుకలను నేడు నిర్వహిస్తున్నట్లు సంయుక్త కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జాతీయ వినియోగదారుల వారోత్సవ వేడుకలను ఈ నెల 24 నుండి నిర్వహిస్తున్న సంగతి అందరికి విదితమే. అందులో భాగంగా జిల్లాస్థాయిలో వారాంతపు వేడుకలను డిసెంబర్ 30 ఉదయం 11.00గం.లకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించబడుతుందని ఆయన ఆ ప్రకటనలో వివరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ చట్టం %-- 2019 --% కార్యాచరణ ప్రణాళికపై చర్చించడం జరుగుతుందని జె.సి స్పష్టం చేశారు.

## 58వ వార్డులో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన అదనపు కమిషనర్



విశాఖపట్నం :- జివిఎంసి పరిధిలోని ఐదవ జోన్ లో 58వ వార్డులోని కార్పోరేషన్ అదనపు కమిషనర్ డా. వి. సన్యాసిరావు పారిశుద్ధ్య పనులను క్షేత్ర పర్యటనలో తనిఖీ చేసారు. ముఖ్యంగా, నాతయ్యపాలెం, అక్కిరెడ్డి పాలెం తదితర ప్రాంతాలలో పర్యటించి ప్రజా సౌకర్యార్ధం ఏర్పరిచిన ప్రజా మరుగుదొడ్ల పనితీరు సంబందించి శానిటరీ ఇన్ స్పెక్టర్లతో కలసి పరిశీలించారు. మరుగుదొడ్లలో గుర్తించిన చిన్న చిన్న రిపేర్లను వెంటనే చేపట్టాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. త్వరలోని ఓ.డి.ఎఫ్. బృందం తనిఖీలు నిర్వహించే అవకాసం ఉన్నందున మరుగుదొడ్లలో అన్ని సామాగ్రీలు ఉన్నట్లు చూసుకోవాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. వార్డులో పర్యటిస్తూ చెత్తను వేరుచేసి చేపడుతున్న సేకరణను క్షేత్రస్థాయిలో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. చెత్తను వేరు చేసి ఇవ్వడంపై ప్రజలకు మరింత అవకాసం కల్పించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లకు, వార్డు శానిటరీ కార్యదర్శులకు సూచించారు. సీజనల్ వ్యాదులపై నిరంతరం చేస్తున్న సర్వేను ఏ విధంగా చేస్తున్నారో అని శానిటరీ కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు.

ఈ పర్యటనలో 58వ వార్డు శానిటరీ ఇన్ స్పెక్టర్లు, వార్డు శానిటరీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలందరికి ఇల్లు మంజూరు చేయాలి




నందికొట్కూరు: పట్టణంలో పేదలకు పారదర్శకంగా పంపిణి చేయాల్సిన ఇల్లపట్టాల విషయంలో మొదటి విడతలో 2413 మంది అర్హులు గుర్తించగా అందులో నుండి 294 మందిని లబ్దిదారులను అనర్హులుగా చేసినందువలన వాటిని వెరిపికేషన్ చేసి నిజమైన లబ్దిదారులకు ఇల్లు మంజూరు చేయాలి నందికొట్కూరు వైసిపి టౌన్ అధ్యక్షుడు దాసిసుదాకర్ రెడ్డి ఆద్వర్యంలో మంగళవారం మున్సిపల్ కమీషనర్ అంకిరెడ్డి ని కలసి వినతిపత్రం అందజేయడం జరిగింది... కమీషనర్ సహృదయతో స్పందించి నిజమైన లబ్దిదారులను మరల పరిశీలించి న్యాయంచేస్తానని మాట ఇవ్వండం జరిగింది.. ఈ కార్యక్రమంలో కాటం వెంకటరమణ, యశ్వంత్, రాంబాబు, రాజు,పాల్గొనడం జరిగింది.

మొదటి పేజీ తరువాయి

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకు కృషి చేయండి

ఆటోమేషన్, ఫీడర్ల ఆటోమేషన్, నెట్వర్క్ బలోపేతానికి అవసరమైన కొత్త సబ్ స్టేషన్ల నిర్మాణం, లైన్లలో తీగల మార్పిడి, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రవేశపెట్టేందుకు అవసరమైన బడ్జెట్ల అంచనాలను తయారుచేసుకోవాలన్నారు. వ్యవసాయానికి పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్తు సరఫరాతో పాటు పరిశ్రమలకు, వినియోగదారులకు 24/7 విద్యుత్ అందించేందుకు అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. పగటిపూట వ్యవసాయా నికి 9 గంటల ఉచిత విద్యుత్ ను నిరాటంకంగా సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకున్న ఐదు జిల్లాల అధికారులను ప్రశంసిం చారు. అదేవిధంగా వైఎస్ఆర్ ఉచిత వ్యవసాయ విద్యుత్ కు నగదు బదిలీ పథకంలో భాగంగా వ్యవసాయ విద్యుత్ సర్వీసులకు మీటర్ల బిగింపు ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. సంస్థ పరిధిలో విద్యుత్ బకాయిల వసూళ్లకు అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఏటిసి లాసెస్ ను మరింత తగ్గించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ సరఫరా, పంపిణీలో ఎదురవుతున్న సమస్యలపై ఏపీఈపీడీసీఎల్, ఏపీ ట్రాన్స్కో అధికారులు ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ నెట్వర్క్ ను మరింత బలోపేతం చేసుకుని వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ ను అందించాలన్నారు.

ఈ వర్క్ షాప్ లో ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్, ఏపీట్రాన్స్కో జెఎండి కె.శ్రీధర్ రెడ్డి, విజిలెన్స్ & సెక్యూరిటీ జెఎండి కె. వెంకటేశ్వరరావు, డైరెక్టర్లు కె.ప్రవీణ్ కుమార్, కె.ముత్తుపాండ్యన్, ఏపీఈపీడీ సీఎల్ డైరెక్టర్లు కె.రాజబాపయ్య, బి.రమేష్ ప్రసాద్, డి.చంద్రం, సీజిఎంలు, సూపరిండెంట్ ఇంజనీర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమ్మం కోసం నిరంతరం కృషి

ప్రాసెసింగ్ యూనిట్లు.. ఈ ఏడాదిలో పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం' అని సీఎం జగన్ పేర్కొన్నారు. కాగా, ప్రభుత్వ తాజా నిర్ణయంతో రాష్ట్రంలోని 51.59 లక్షల రైతులు లబ్ధి పొందనున్నారు. అసెంబ్లీలో చెప్పిన మాట ప్రకారం సీఎం జగన్ చరిత్రలో ఎన్నడూ లేనంత వేగంగా రైతులకు సాయం అందించారు. క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖమంత్రి కన్నబాబు, సీఎస్ నీలం సాహ్ని, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పార్టీపై రజనీకాంత్ సంచలన ప్రకటన

గురైన విషయం తెలిసిందే. అధిక రక్తపోటు కారణంగా హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చేరిన ఆయన.. రెండు రోజుల తర్వాత డిశ్చార్జ్ అయ్యారు. గత శనివారం చెన్నై చేరుకున్నారు. అయితే ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతానికి కొద్ది రోజులు రాజకీయాలకు దూరంగా ఉండాలని కుమార్తెలు ఐశ్వర్య, సౌందర్య ఆయనకు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. రాజకీయాలు, పార్టీ పనులు అంటూ నిత్యం అవే ఆలోచనల్లో ఉంటుండం వల్లే మానసిక ఒత్తిడి పెరుగుతోందని, అందుకే కొద్ది రోజుల పాటు వీటన్నింటికీ దూరంగా ఉండాలని కోరినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే రజనీ పార్టీ పెట్టట్లేదంటూ నేడు సంచలన ప్రకటన చేశారు.

## 50వ వార్డు తెలుగుదేశం పార్టీ నూతన కమిటీ ఎన్నిక..



విశాఖపట్నం : విశాఖ ఉత్తర నియోజకవర్గం 50వ వార్డు తెలుగుదేశం పార్టీ నూతన కార్యవర్గం మంగళవారం నాడు ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా.శ్రీనివాస్ రావు సమక్షంలో ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా 50వ తెలుగు దేశం పార్టీ ప్రెసిడెంట్ గా ఎన్నికైన సనపల.వరప్రసాద్ ను గంటా.శ్రీనివాస్ రావు శాలువాతో సత్కరించి సన్మానించారు. గంటా శ్రీనివాస్ రావు సమక్షంలో నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు,అనుబంధ సంఘము సభ్యులు, కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేసారు.ఈ సందర్భంగా 50వ వార్డు నుంచి వార్డు ప్రెసిడెంట్ గా -సనపల.వరప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ -వై.వి.సత్యనారాయణ, కర్రి.మాధవ రావు, సెక్రటరీ -పెంటకోట శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ -నాగన్న,కోశాధికారి- ఎమ్.శ్రీనివాస్ రావు,ప్రచార కార్యదర్శి - సనపల.భాను ప్రకాష్,కార్య నిర్వాహక కార్యదర్శి -సనపల.గోవింద రాజులు ఎన్నికయ్యారు.

-వార్డు మెంబెర్స్ : - సన్యాసి నాయుడు (గ్యాస్ నాయుడు), మూల.రాము, బత్తుల. చక్రవర్తి, సనపల.విజయ్‌కుమార్, రంధి. ఈశ్వరరావు, అల్లు. శంకర్రావు,యల్లబిలి. లక్ష్మి,హేమలత, ఎమ్.శంకర్రావు, బంగారయ్య,సనపల.అరుణ్ కుమార్, చంద్రశేఖర్ రాజు,నానుపాత్రుని.శివ అనుబంధం సంఘము అధ్యక్షులుగా:

తెలుగు మహిళా అధ్యక్షురాలుగా పైడి.పుణ్యవతి,తెలుగు యువత అధ్యక్షులు బోందల.మదన్ మోహన్,

బీసీ.సెల్ అధ్యక్షులుగా కంచరాన.అజయ్ కమల్,ఎస్.సి.సెల్ అధ్యక్షులు -శ్రీనివాస్ (సాయిరాం నగర్ )

సాంస్కృతిక విభాగం అధ్యక్షులు - పెంటకోట.వెంకట్రావు.

అనుబంధం సంఘము కార్యవర్గ సభ్యులుగా: - పప్పుల.రామరాజ్యం,శాంతి,కర్రి.రాజేష్,పైడి.రాజ్యలక్ష్మి,అన్నెపు.పరమేష్,నాయుడు,నంబాళ్ల.నాగాజు,నంబాళ్ల.సురేష్,సనపల.వెంకట్రావు,ఎండా.నిరంజన్,కూన.అప్పారావు,చౌదరి.అప్పన్న,నంబాళ్ల. సత్యనారాయణ,సనపల.మురళి,సనపల.సత్తిబాబు,రామకృష్ణ నియమితులైనట్లు ఆయన తెలిపారు.ఈ సందర్భంగా పార్టీ పటిష్ఠతకు,జీవీఎంసీ ఎన్నికలలో గెలుపే ద్యేయంగా పని చేయాలనీ గంటా.శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అభిమానులు పాల్గొన్నారు.



విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి షాలువలతో సన్మానించి, పూల బొకే గిఫ్ట్ బహుకరించిన ఆంధ్ర రాష్ట్ర కళింగ కోమటి కార్పొరేషన్ చైర్మన్ అందవరవు సూరిబాబు, డైరెక్టర్ సకలాభక్తుల ప్రసాదరావు, డైరెక్టర్ పొట్నూరు మాధవి- మధుసూదనరావు, పొట్నూరు గణేష్ కుమార్, పొట్నూరు గుప్తా (మీసాలు), ఉన్న మోహన్ రావు, తంగుడు సంతోష్, పొడుగు కామేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు కళాకారులకు చిరు సత్కారం

**క్రీడాకారులను, కళాకారులను ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పించాలి**

**- గాజువాక బీజేపీ కన్వీనర్ కెఎన్ఆర్**



గాజువాక : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు సోము వీర్రాజు ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర సూచనలతో భారతదేశ మాజీ ప్రధాని అటల్ బీహారీ వాజపేయి జయంతి వారోత్సవాలు సంద ర్భంగా భార తీయ జనతా పార్టీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణం రెడ్డి నరసింగ రావు ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో సేవా కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా నియోజక వర్గంలో ఉన్న కళాకారు లకు అలాగే జబర్ధస్థ్ కళాకారుడు ప్రముఖ డాన్సు మాస్టర్ జబర్ధస్థ్ రమేష్, డీ డాన్సు టీవీ షో కొరియోగ్రాఫర్ లుక్స్ రాజశేఖర్ , బాలు రైడర్స్ డాన్సు మాస్టర్ బాలు తోపాటు ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో మొదటి స్థానం లో విజయం సాదించి కప్ గెలిచి విశాఖ వచ్చిన క్రీడాకారుల క్రికెట్ టీం సభ్యులను మంగళవారం పాత కర్నవానిపాలెం కెఎన్ఆర్ క్యాంప్ కార్యాలయంలో విజేతలకు దుశ్శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కారించారు. ఈ సందర్భంగా కెఎన్ఆర్ మాట్లాడుతూ నేటి యువత క్రీడలపై ఎక్కువ మక్కువ చూపాలని అన్నారు . క్రీడలలో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోలువులలో ఉద్యగాలు పొందేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. క్రీడాకారులకు, కళాకారులకు ప్రభుత్వం తగిన ప్రాధాన్యత కల్పించాలన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజ యాలు సాదించాలని ఆకాంక్షించారు. తన వంతు సహాయ సహ కారాలు కళాకారులకు, క్రీడాకారులకు ఎల్లప్పుడు ఉంటాయని హామీ ఇచ్చారు.

# పేదవాడి కళ నెరవేర్చింది సీఎం జగన్ ఒక్కరే

**గొర్లివానిపాలెం ఇండ్ల పట్టాలు పంపిణీలో ఎమ్మెల్యే అధీప్‌రాజ్**




పరవాడ : పరవాడ మండ లము గొర్లివానిపాలెం పంచా యితీ పరిధిలోగల నిరు పేదలుకు ఇండ్లుపట్టాలును స్దానిక శాసన సభ్యులు అన్నంరెడ్డి అధీప్‌రాజ్ పంపిణీ చేసారు. అనంతరము అయన మాట్లా డుతూ ఇచ్చిన మాట నెరవేర్చ డములో ముఖ్య మంత్రి జగన్ మొహన్ రెడ్డికి సాటి ఎవ్వరులేరు అన్నారు. పరవాడ మండలము గొర్లివానిపాలెం పంచాయితీలో 154 పంపిణీ చేసామనీ తెలిపారు. ఈకార్య క్రమంలో వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, వైసీపీ జడ్పిటిసి అభ్యర్ధి పైల సన్యాశిరాజు, వైసిపి జిల్లాకార్యదర్శి చుక్క రామునాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసి డెంట్ సిరపురపు అప్పలనాయుడు, వైసిపి గొర్లివానిపాలెం సర్పంచ్ అభ్యర్ధి గొర్లిగోపి,గొర్లివానిపాలెం మాజీ సర్పంచ్ గొర్లి ఎరుకు నాయుడు, వైసిపి పి.బోనంగి కన్వీనర్ బండారు రాజశేఖర్, మండల వ్యవసాయ సలహకమిటి చైర్మన్ కోనరామారావు, గొర్లి శ్రీనువాసు రావు మరియు మండలములో గల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో

# ఆటో కార్మికులు జివో నెం.21రద్దు చేయాలని నిరసనలు



విశాఖపట్నం : విశాఖ ఆటో రిక్షా కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో విశాఖనగరంలో ప్రధానమైన సెంటర్లలో అడిషనల్ పోలీస్ కమీషనర్, విశాఖపట్నం కలక్టర్, కార్యాలయం ప్రధాన రైల్వేస్టేషన్, ఆర్.టి.సి కాంప్లెక్స్ జంక్షన్‌లలో ఆటో కార్మికులు జివో నెం. 21 రద్దు చేయాలని నిరసనలు జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.అప్పలరాజు మాట్లాడుతూ ఎపి సిఎం ఆటో కార్మికులకు దసరా కానుకగా జివోను జారీ చేశారు. వందలగా వున్న ఫెనాల్టీలు వేలల్లో పెంచి లైసెన్లులు రద్దు చేయాలని జైలుశిక్ష విధించే చట్టాలను తీసుకువచ్చి ఆటో కార్మికుల ఉపాధి పూర్తి దెబ్బ తింటుంది. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలో కలెక్టరు కార్యాలయాలు వద్ద ఆర్‌టిఓ కార్యా లయం వద్ద ఈచట్టాన్ని రద్దు కొరకై ఆందోళన జరిగాయి. తక్షణం ఈ చట్టాన్ని రద్దు చేయా లని ఆంధ్రప్రదేశ్‌లో అములు చేయవద్దని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే జివోనెం.21 రద్దు చేయక పోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం మరింత ఎక్కువగా చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ బెరక్స్ ఆటో స్టాండ్ నాయ కులు సురేష్, జి. కనకరాజు, తాతారావు, రైల్వేస్టేషన్ కమిటీ సభ్యులు రవి, కలెక్టరు ఆఫీస్ ఆటో స్టాండ్ నాయకులు కె.వి.రమణ, సి.హెచ్. గురుమూర్తి, కాంప్లెక్స్ ఆటో స్టాండ్ నాయకులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# వెంకన్నపాలెం షిరిడి సాయి ఆలయ ఆవరణలో

# దత్తాత్రేయ జయంతి వేడుకలు



వెంకన్నపాలెం లో దత్తాత్రేయ స్వామి కి పూజలు చేస్తున్న భక్తులు

చోడవరం : మండలంలోని వెంకన్న పాలెం గ్రామ శివారు షిరిడి సాయి బాబా ఆలయ ప్రాంగణం లో గల దత్తాత్రేయ స్వామి ఆలయంలో దత్త జయంతి వేడుకలను మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చ కులు కృష్ణమాచార్యులు, అర్చకులు జి ప్రశాంత్ స్వామివారికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం షిరిడి సాయిబాబా కు పంచా మృత అభిషేకాలు, నూతన వస్త్రాలం కరణ, విశేష పూజలు జరిపారు. ఈ కార్య క్రమంలో దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణ దాత అనకాపల్లి నీ రమణి క్లాత్ స్టోర్స్ యజమాని త్రినాథ్, సాయి ఆలయ సిబ్బంది ముచ్చు పల్లి వెంకట రమణ, కార్మికులు, భక్తులు పాల్గొన్నారు.

# టీడీపీ నేత హత్య చాలా బాధాకరం : గంటా నూకరాజు



భీమునిపట్నం : కడపజిల్లా ప్రొద్దుటూరు లో మంగళవారం జరిగిన టిడిపి నేత నందం సుబ్బయ్య హత్య చాలా బాధాకరమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ నుండి కడప జిల్లా అధికార ప్రతినిధిగా ఉన్న నందం సుబ్బయ్య పార్టీ కార్య క్రమాల్లో చురుకుగా పాల్గొనే వారని అన్నారు. కడప జిల్లా ప్రొద్దుటూరు లో పేదల కోసం కేటాయించిన ఇళ్ల స్థలాల్లో ఈ దారుణం జరగడం చాలా అమానుష చర్య అని అన్నారు. కొంతమంది దుండగులు నందం సుబ్బయ్య కంట్లో కారం కొట్టి కత్తులతో నరికి చంపారని ఇలాంటి పరిణామాలు సరికాదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి 18 నెలల కాలంలో ఎన్నోదాడులు, హత్యలు జరిగాయని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు. మొదటిసారి ఇలాంటి సంఘటన జరిగేటప్పుడే ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకొని ఉంటే ఇలాంటివి జరిగి ఉండేవి కాదని అన్నారు. నందం సుబ్బయ్య ఘటనను భీమిలి టిడిపి తీవ్రంగా ఖండిస్తుందని గంటా నూకరాజు అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయుకులు గండిబోయిన పోలిరాజు, కాసరపు నాగరాజు, కాసరపు ఎల్లాజి తదితరులు పాల్గొన్నారు.

# పారునాయుడు సేవలకు సత్కారం



చ్యుతాపురం : పేదలకు నేను ఉన్నానంటూ సేవలందించిన వైసిపి జిల్లా కార్యదర్శి పోలవరపు పారునాయుడును గాజువాకలో సోమవారం కాంజన్ వాటర్ ప్లాంట్ , పివి ఆర్ డెవలపర్స్ (రియల్ ఎస్టేట్ ) వారు సేవా పురస్కారం అందజేశారు . ఈ సేవకు ఎంపిక చేసిన వారికి ఆయన ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేట్ శెట్టిబలిజ డైరక్టర్ వడిసిల శ్రీనివాసరావు, రియల్ ఎస్టేట్ డెవలపర్స్ పోలవరపు శ్రీనివాస్, మేనేజర్ పద్మ తదితరులు ఉన్నారు.

# భవిష్యత్ అంతా బంగారుయుగం

**- కోవిడ్ అశాంతిని విడనాడండి**

**- ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలు**




విశాఖపట్నం : కొత్త సంవత్సరంలో కోవిడ్-19 అశాంతిని విడనాడి భవిష్యత్ పై ప్రతీ ఒక్కరూ భవిష్యత్ పై భరోసా పెంచుకోవాల్సిన సమయం ఆసన్నమైందని సెంచూరియన్ యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య జి.ఎస్.ఎన్.రాజు అన్నారు. ఈ మేరకు డాబాగార్డెన్స్ వీజెఎఫ్ ప్రెస్ క్లబ్ లో మంగళవారం ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో నూతన సంవత్సరం వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూ కోవిలో ప్రతీ ఒక్కరూ బాధ్యత యుతంగా సేవలందించి ప్రజలను కాపాడగలిగారన్నారు. కోవిడ్ వారియర్స్ అందించిన సేవలు ప్రశంసనీయమన్నారు. బ్రహ్మకుమారీస్ ఈశ్వరీ విశ్వవిద్యాలయం ప్రతినిధి బి.కె. రామేశ్వరి మాట్లాడుతూ భవిష్యత్ అంతా బంగారు యుగంగా మారనుందని కాబట్టి ప్రతీ ఒక్కరూ ధైర్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఐదువేల సంవత్సరాలకు నూతన యుగం ఆవిష్కృతం కానుందని కాబట్టి ప్రజలు చింతించాల్సిన అవసరం లేదన్నారు. 2021లో ప్రజలకు అంతా మేలు జరగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ విశ్వనాధ సన్యాసిరావు మాట్లాడుతూ ముందుగానే నూతన సంవత్సరం వేడుకలు నిర్వహించి ప్రతీ ఒక్కరికి దైవానుగ్రహాన్ని అందించిన బ్రహ్మకుమారీస్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన క్యాలెండర్‌ను అతిథులు చేతులు మీదుగా ఆవిష్కరించారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్ష కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్.దుర్గారావులు మాట్లాడుతూ ప్రతీ ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా బ్రహ్మకుమారీతోనే నూతన సంవత్సరం వేడుకలు ప్రారంభించామన్నారు. కొత్త సంవత్సరంలో సభ్యుల సంక్షేమం కోసం మరింతగా కృషి చేస్తామన్నారు.



ఈ కార్యక్రమంలో వీజెఎఫ్ ఉపాధ్యక్షులు ఆర్.నాగరాజ్ పట్నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా నిలిచాయి. కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ ప్రతిని సత్యవతి, వీజెఎఫ్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# మూడు గ్రామాల రహదారి కల్పనకు భరోసా

**- ఎమ్మెల్యే ఫాల్గుణ**



అరకులోయ : స్థానిక అరకు శాసన సభ్యులు చెట్టి.ఫాల్గుణ మండలంలో గల,పెదలబుడు పంచాయతీ, కర్సలిగుడ, గరుడగుడ గ్రామాల్లో పర్యటించి,రెండు గ్రామాలకు సంబందించి మధ్యనున్న,గరుడ గెడ్డ వద్దకు వైయస్సార్ పార్టీ శ్రేణులతో సందర్శించి వంతెన నిర్మాణం కొరకు,ప్రత్యేక చర్యలు తీసుకుని మొత్తం మూడు గ్రామ పంచాయితీల ప్రజల ముఖ్య అవసరార్థం రహదారి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే రాకతో మూడు గ్రామాల గిరిజనులు ఎట్టకేలకు వైయస్సార్ ప్రభుత్వం వచ్చి ఎమ్మెల్యే ఫాల్గుణ అన్నతో తమ రహదారి కష్టాలు తీరునుందని కళ్లల్లో ఆనందభాష్పవాలు వెలిగాయి.అనంతరం,సుంకరమెట్ట చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.పానిరంగాని గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం యువ నాయకులు,లబుడు బారికి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో వృద్ధులకు, వికలాంగులకు, మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యతిథిగా ఎమ్మెల్యే పాల్గొని 56 మందికి తన చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా పార్లమెంటు ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి కమిడి.అశోక్,మండల అధ్య క్షుడు కొర్ర.గాసి,నియోజకవర్గం యువజన విభాగం నాయకులు మొస్య.రంజిత్ కుమార్, తదితర నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## నేడు ఉపముఖ్యమంత్రి జిల్లాకు రాక

శ్రీకాకుళం : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి , రెవిన్యూ, రిజిస్ట్రేషన్లు మరియు స్టాంపులు శాఖ మంత్రి ధర్మాన కృష్ణదాస్ నేడు జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ జె.నివాస్ మంగళవారం పేర్కొన్నారు. బుధవారం విజయనగరం నుండి మబగాం క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఆధార్‌తో గోప్యతకు భంగమా?

వ్యవసాయేతర భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో 'స్లాట్ బుకింగ్'తో సహా రిజిస్ట్రేషన్ల సమయంలో ఆధార్ కార్డు అడగడం సరైంది కాదని, వెంటనే దీన్ని ఆపాలని హైకోర్టు సూచించింది. ఆధార్ కార్డు సమస్య తేలే దాకా వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుకింగ్‌తో సహా, పీటీఐఎన్ నెంబర్ కోసం దరఖాస్తులో కూడా ఆధార్ అడగవద్దని తెలిపింది. దీంతోవ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరోసారి నిలిచిపోయింది. ఆధార్‌పై కోర్టుల తీర్పులు కొత్తవి కావు. గత పదేండ్లుగా ఆధార్‌పై ప్రజల అభ్యంతరాల మీద హైకోర్టులతో సహా సుప్రీంకోర్టు వరకు అనేక తీర్పులు వచ్చాయి. పాలనా వ్యవహారాల్లో, ఆర్థిక వ్యవహారాల్లో ఆధార్‌ను తప్పనిసరి చేస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టులు కొట్టివేశాయి. కానీ, ఆ తర్వాత ప్రభుత్వాలు చేసిన విజ్ఞప్తి మేరకు సంక్షేమ పథకాల అమలులో ఆధార్‌నుఅనుమతిస్తూ సుప్రీం మరో తీర్పునిచ్చింది. రకరకాల వ్యవహారాల్లో ఆధార్ వాడటాన్ని ఐచ్ఛికంగా మాత్రమే భావించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సారాంశం.

ఆధార్ అనుసంధానాన్ని కొందరు ఎందుకు వ్యతిరేకిస్తున్నారో ఆలోచించాలి. మొదట 2004లో ఏర్పడిన యూపీఏ ప్రభుత్వంలో ఈ ఆధార్ ప్రస్తావన వచ్చింది. (అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ వ్యతిరేకించింది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తున్నది) రెండవ సారి అధికారంలోకి వచ్చిన యూపీఏ ప్రభుత్వంలో 2010 నుంచి ఆధార్ జారీచేయడం మొదలైంది. దేశ పౌరులకు రకరకాల గుర్తింపుకార్డుల వల్ల ఇబ్బందులు వస్తున్నాయని, దేశంలో ప్రతి మనిషికి ఒక యూనిక్ ఐడెంటిటీ నెంబర్ ఉండాలని ప్రభుత్వం భావించింది. ఇందులో తప్పు లేదు. అభివృద్ధి చెందిన దేశాల్లో దేశ పౌరసత్వంతో పాటు ఇలాంటి గుర్తింపు కార్డులున్నాయి. ఈ క్రమంలోనే ఆధార్ విషయమై దేశంలో పెద్ద చర్చ జరిగింది. ఆ తర్వాత వీటి జారీ మొదలైంది. కానీ ఈ ఆధార్ వల్ల తమ గోప్యతకు భంగం కలుగుతుందని కొందరు కోర్టుకెక్కారు. కోర్టులు కూడా వారిని సమర్థిస్తూ ఆధార్ కార్డు జారీ నిలిపివేయకుండా, వాడకాన్ని నిషేధించింది. ఇది మరో సమస్యకు దారితీసింది.

దేశంలో సంక్షేమ పథకాల్లో లీకేజీలు చాలా ఉన్నాయి. చాలామంది ఒకరికి బదులు మరొకరు ఈ సంక్షేమ పథకాల లబ్ధి పొందుతున్నారని సుప్రీంకోర్టు ముందు ప్రభుత్వం వాదించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్)లో అనర్హులు చాలామంది ఆహారధాన్యాలు తీసుకుంటున్నారని ప్రభు త్వం లెక్కలతో సహా నిరూపించింది. అలాగే చాలామంది అనర్హులు, బినామీలు దేశవ్యాప్తంగా రకరకాల పింఛన్లు పొం దుతున్నారని కూడా ప్రభుత్వం వెల్లడించింది. దీంతో ఇలాంటి సంక్షేమ పథకాలకు తప్పనిసరిగా ఆధార్ అనుసం ధానానికి సుప్రీంకోర్టు అనుమతించింది. కానీ ఆ తర్వాత సెల్‌ఫోన్, సిమ్‌కార్డు తీసుకోవడానికి, బ్యాంకు అకౌంట్ తెరవడానికి ఆధార్ అవసరం లేదని తీర్పునిచ్చింది.

ఆధార్ పొందడానికి వ్యక్తి నివసిస్తున్న చిరునామాకు సంబంధించిన ఏదైనా ఒక రుజువు అడుగుతున్నారు. అలాగే ఐరిస్ టెక్నాలజీని అనుసరించి వ్యక్తి కనుపాపల ఫొటోలు సేకరిస్తున్నారు. ఆ తర్వాత మామూలు ఫొటో జత చేస్తూ ఒక యూనిక్ నెంబర్‌తో ఆధార్‌కార్డులు జారీ చేస్తున్నారు. ఆధార్‌కార్డులో ఇంతకుమించి వివరాలేమీ తీసుకోవడం లేదు. రోజువారీ ప్రభుత్వంతో అవసరం ఉన్న పేదలు ఇతర అల్పాదాయ వర్గాలు ఈ ఆధార్ గురించి ప్రశ్నించలేదు. దేశంలో అందరికంటే ముందే ఈ వర్గాల వారు చేంతాడంత లైన్లో నిలబడి ఆధార్ తీసుకున్నారు. కానీ దేశం లో ఉన్న కొందరు మేధావులు, టెక్నాలజీ తెలిసినవారు, ఆస్తిపరులు, ఆ ఆస్తులను ప్రభుత్వాలకు తెలియకుండా దాచి పెట్టుకున్నవారు కొత్త ప్రశ్నలు లేవనెత్తారు. ఇది మా వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందనేది వారి వాదన.

కోర్టులు వీరి వాదన ఆధారంగా ఆధార్ ఉనికికే ముప్పు వాటిల్లే తీర్పునిచ్చాయి. ముఖ్యంగా ఆధార్‌ను ప్రభుత్వం ఎక్కడెక్కడ అడుగుతుందో పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. దేశవ్యాప్తంగా అన్ని సంక్షేమ పథకాలకు ఆధార్ వివరాలడుగుతున్నారు. దీనివల్ల ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ పథకాల్లో ఒకే వ్యక్తి లేక ఒకే కుటుంబం రెండుసార్లు లబ్ధి పొందలేదు. కానీ సెల్‌ఫోన్‌లో సిమ్‌కార్డ్ తీసుకోవడానికి, అలాగే బ్యాంకు ఖాతా తెరవడానికి ఆధార్ అవసరం లేదన్నది. దేశంలో వంద కోట్ల మందికి పైగానే సెల్‌ఫోన్ వాడుతున్నారు. వీరిలో తీవ్రవాదులు, సంఘ విద్రోహులు కూడా ఉంటారు. వారి వివరాలు తీసుకోకుండా సెల్‌ఫోన్ ఎవరికి పడితే వారికి ఇవ్వడం వల్ల తీవ్రవాదంతో పాటు, వైట్‌కాలర్ నేరాలు పెరుగుతున్నాయి. నేర విచారణ సంస్థలు వారిని గుర్తించడం కష్టంగా ఉంటున్నది. కానీ కోర్టులు తీర్పు నిచ్చాయి కాబట్టి ఎవరు పడితే వారు సిమ్‌కార్డులు పొందుతున్నారు. ఇష్టమైనన్ని సిమ్‌కార్డులు తీసుకుంటున్నారు. అలాగే బ్యాంకుల్లో ఖాతా తెరవడానికి కూడా ఆధార్ అవసరం లేనందువల్ల అక్కడా ఇలాంటి పరిస్థితి ఉన్నది.



ఢిల్లీ లోని శ్రీ వెంకటేశ్వర ఆలయం లో 'గుడికో గోమాత' కార్యక్రమాన్ని ప్రారంభించిన టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

## శ్రీ వేంకటేశ్వర కాలేజీలో కొత్త భవన సముదాయాన్ని ప్రారంభించిన టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి



న్యూఢిల్లీ: శ్రీ వేంకటేశ్వర కాలేజీలో కొత్త భవన సముదాయాన్ని మంగళవారం టిటిడి చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీటీడీ ఈవో జవహర్ రెడ్డి, పాలకమండలి సభ్యులు ప్రశాంతి రెడ్డి , నిష్చల సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వైవి సుబ్బారెడ్డి మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర కాలేజీకి స్వయంప్రతిపత్తి యూనివర్సిటీ హెూదా కల్పించాలన్నారు. ఈ కాలేజీలో ఐదు శాతం మేనేజ్మెంట్ కోటా సీట్లకు కేంద్రం అనుమతి ఇచ్చింది. ఈ కోటా కింద తెలుగు విద్యార్థులకు అవకాశం వచ్చే ఏర్పాటు చేస్తామన్నారు. తిరుపతి వెంకటేశ్వర విశ్వవిద్యాలయం , తిరుపతి వెంకటేశ్వర కాలేజ్ ఈమధ్య అధ్యాపకుల ఎక్స్చేంజ్ ప్రోగ్రాం జరపాలని నిర్ణయించామన్నారు. తిరుపతి వేదిక్ యూనివర్సిటీకి, సంస్కృత వర్సిటీకి యుజీసి గ్రాంట్స్ ఇవ్వాలని వై వి సుబ్బా రెడ్డి కోరారు.



*విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ అందరికీ ఇల్లు పథకం ద్వారా సుమారుగా 40,000 మందికి ఇళ్ల పట్టాలు ఈ నెల30వ తేదీ న పంపిణీ కి సిద్ధమవుతున్న తరుణంలో వేదికగా విశాఖ దక్షిణం లో ఇందిరా ప్రియ దర్శిని మునిసిపల్ స్టేడియాన్ని సందర్శించి తగు సదుపాయాలు ఏర్పాటు చేయాలని జీవీఎంసీ అధికారులు జోనల్ కమిషనర్ ఫణిరామ్, డీ ఈ ఈ సంతోషి కుమారి, ఏఈ ఈ ఉషారాణి, సానిటరీ సూపర్ వైజర్ అప్పల రాజు లకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ప్రెసిడెంట్ కార్పొరేటర్ అభ్యర్థి అలుపన కనకరెడ్డి, మాజీ యూత్ ప్రెసిడెంట్ విళ్లూరి భాస్కర రావు, 39 వార్డ్ కార్పొరేటర్ అభ్యర్థి కొల్లి సింహాచలం, 39వార్డ్ ముస్లిం లీడర్ సాధిక్, 37వార్డ్ ఎస్.సి లీడర్ అశోక్, రాష్ట్ర యూత్ సెక్రెటరీ అదివిష్ణు, శ్రీనివాస రెడ్డి, శంకర రావు, సుధా, నౌషాద్, సౌత్ ఎస్.సి సెల్ ప్రెసిడెంట్ బోనీ దేవా, కోరుకొండ సూర్య ప్రసాద్, బుజ్జి, బొగ్గు శ్యామ్, నమ్మి శ్రీనివాస్, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.*

## సమకవి సమయం

### 'అబ్బా! లేవండి'

ఆ :- తిత్తెదో!... పప్పెదో!
తెలియని నువ్వు - ఎలా ఎలుకుంటాను నిన్ను
ఎం చూసి వరిస్తాను నిన్ను - చెప్పు బావా!
తప్పైతే చంప మీద కొట్టు బావా!
ఎవరో ! ఎత్తుకుపోతారులే నన్ను-
అ : ఎలా మరి - ఎలా మరి
అలా అనకు మరి - మరి
ఎవడే ఎత్తుకుపోయేది; నేనుండగ నిన్ను
అంత వరకు ఆగాలే
ఎగాలి లేకుండా!
చూడాలి ఒక చూపు - నీ చూపు నా పైనే!
ఊపాలి - ఒక ఊపు - నా ఉయ్యాలివి నువ్వే!
ఆ : ఫల్లమెదో... మెట్టెదో!
పుట్టెదో - గట్టెదో!
కొండేదో! - కూనేదో!
వ్యవసాయ క్షేత్రంలో
మట్టిని బురద చేసి
నాట్లు నాటడమెలనో తెలియని నిన్ను.... ॥తిత్తెదో॥
అ :- ఎలా మరి - ఎలా మరి
--------------------
ఆ : ఉద్యోగం లేదు - సద్యోగం లేదు
వ్యాపారం రాదు - వ్యవహారం లేదు
దొంగతనం రాదు - దొరతనం లేదు... ॥తిత్తెదో॥
ఆ : మూహూర్తమున్నదని - తుమ్ములాగవు
దొరగారొస్తారని - ట్రైన్ ఆగదు
బాహు బందింట్లో - బందించుట తప్పు బావా!
అంతవరకు ఆగాలి - ఎగాలి లేకుండా!
అబ్బా!... లే బావా!... ॥తిత్తెదో॥

...కవితా రచన
యల్:సిద్ధు

## నెల రోజుల పాటు ఉచిత ఆన్లైన్ శిక్షణ



విశాఖపట్నం : సెంటర్ ఫర్ హ్యూమన్ సెక్యూరిటీ స్టడీస్ వారు ఎపి పోలీసులు కొవిడ్-19 పాండమిక్ సమయంలో ముందు వరుసలో నిలబడి చేసిన కృషికి మరియు సేవలకు గుర్తింపుగా, ఎపి పోలీసుల కుటుంబాల విద్యార్థుల కోసం 2020 ఆగస్టు 1 నుండి సెప్టెంబర్ 15 వరకు, నెల రోజుల పాటు ఉచిత ఆన్లైన్ శిక్షణ & ఇంటర్ షిప్ కార్యక్రమాన్ని నిర్వహించింది.

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర డిజిపి గౌరష గౌతమ్ సవాంగ్ ఐపిఎస్ వారు ఈ రోజు అనగా 29.12.2020 వ తేదీ నాడు మంగళగిరి నుండి వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల ఎస్పీలు డిఐ.జిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించినారు. ఈ కార్యక్రమములో విశాఖపట్నం అర్మేడ్ రిజర్వ్ కానిస్టేబుల్ సుధాకర్ యొక్క కూతురు చి.సౌజన్య, రాష్ట్ర డిజి.పి., తో మాట్లా డుతూ ఇలాంటి శిక్షణ వల్ల యువతకు ఎంతో ఉపయుక్తమని రాష్ట్ర డి.జి.పి. కృతజ్ఞతలు తెలియజేశారు.

జిల్లా పోలీసు కార్యాలయంలో ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీసు పిల్లలకు నిర్వహించిన ఉచిత ఆన్లైన్ శిక్షణ ఇంటర్ షిప్ లో పాల్గొన్న వారికి సర్టిఫికేట్ లను బొడ్డేపల్లి కృష్ణారావు ఐపీఎస్ఆందజేశారు. విశాఖపట్నం జిల్లా పోలీసుల పిల్లలు ఉచిత ఆన్లైన్ శిక్షణ ఇంటర్ షిప్ సుమారు 170 మంది పాల్గొ న్నారు

విశాఖపట్నం రేంజ్ డీఐజీ ఎల్.కే.వి.రంగారావు ఐపీఎస్ వారు విశాఖపట్నం జిల్లా ఆర్మూడు రిజర్వ్ ను సంవత్సరాంతపు తనిఖీల్లో భాగంగా కైలాసగిరిలోని ఆర్మూడు రిజర్వ్ తనిఖీలు నిర్వహించారు సిబ్బంది గౌరవ వందనం డిఐజి గారికి (గార్డ్ ఆఫ్ హానర్) చేసారు. ఈ సందర్భంగా ఆర్మూడు రిజర్వ్ సిబ్బందికి సిద్ధ

యోగాశ్రమం, పున్నపురెడ్డి పేట గ్రామం విజయనగరం, బ్రహ్మశ్రీ లక్ష్మణానంద గురూజీ వారు తమ శిష్యులతో కలిసి "సిద్ధయోగం" గురించి ఆర్మూడు రిజర్వ్ సిబ్బందికి వివరిస్తూ వాటిని దైనందిన జీవితంలో పాటించటం వలన కలిగే ప్రయోజనాలు ఉపయోగాలు గురుంచి తెలియజేశారు.



**త్రీ టౌన్ సీఐ కోరాడ రామారావు బదిలీ ఆ స్థానం లో చోడవరం నుంచి ఇటీవలే సిటీ వీఆర్ కి వచ్చిన కరణం ఈశ్వర్ రావు కి పోస్టింగ్.. వెంటనే బాధ్యతలు స్వీకరించిన ఈశ్వర్ రావు... ఈశ్వర్ రావు గతంలో టాస్కోఫోర్స్ సిఐ గా దువ్వాడ సిఐ గా నగరంలో విధులు నిర్వర్తించారు.**

## ఆన్లైన్ ఫైనాన్స్ ర్ల వేధింపులపై కేసు నమోదు



విశాఖపట్నం, : ఆన్లైన్ ఫైనాన్సర్ల వేధింపులపై ఫిర్యాదు అందడంతో సైబర్ క్రైమ్ పోలీసులు రంగంలోకి దిగారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం సిరిపురంలోని వుడా కాంప్లెక్స్ లో గల సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వివరాలను క్రైమ్ ఏసీపీ సూర్య శ్రావణ్ కుమార్ వెల్లడించారు. నగరానికి చెందిన బెల్లల సత్యనారాయణ పేయింగ్ గెస్ట్ వ్యాపారం చేసేవాడు. కోవిడ్ వలన వ్యాపారంలో నష్టం రావడంతో తక్షణ రుణాల పేరిట గూగుల్ ప్లేస్టోర్ లోని యాప్ ల ద్వారా ఆన్ లైన్ ద్వారా నాలుగు లక్షల రూపాయలను లోనుగా తీసుకున్నాడు. ఇందులో 90 శాతం తిరిగి వారికి సత్యనారాయణ చెల్లించిన, మిగిలిన 10 శాతం కోసం రోజుకు 70 నుండి 80 సార్లు ఫోన్లు చేసి సత్యనారాయణను మానసికంగా వేధించడంతో చివరకు అతను సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సైబర్ క్రైమ్ ఏసిపి సూర్య శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సమావేశంలో సైబర్ క్రైమ్ సిఐ చౌదరి కూడా పాల్గొన్నారు.

## వైస్సార్ కప్ లో ఆర్.వి.ఆర్ జట్టు విజయం




**51 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రెయ్యి వెంకటరమణ ఆర్ .వి.ఆర్ జట్టు -1 అక్కయపాలెం కూడలి పోర్టు స్టేడియంలో మంగళవారం జరిగిన వైస్సార్ కప్ లో ఉత్తర నియోజకవర్గ సంబంధించిన జట్టులో 47వ వార్డు ఉత్తమజట్టు సభ్యులు 12ఓవర్లకు 90 రన్స్ తీయగా 9 వికెట్లు కోల్పోయారు. అనంతరం 51వ వార్డు ఆర్ .వి.ఆర్ జట్టు -1 , 12 ఓవర్లకూ 7.3 ఓవర్లకే 91 పరుగులు సాధించి 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించారు . మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ ట్రోఫీని పి.శ్రీనివాసరావు కైవసం చేసుకున్నాడు. కార్యక్రమంలో పాల్గున్న వైసీపీ విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొని విజయం జట్టుకు మెమోంటోలు అందజేశారు.**

## చోడవరంలో విద్యార్థులకు
# మండల స్థాయి పద్య పోటీలు



మండల స్థాయి పోటీలు నిర్వహిస్తున్న ఎంఈఓ అచ్యుతరావు, నోడల్ అధికారి జి జే సుందర్ సింగ్

చోడవరం : భాషా వారోత్సవాల్లో భాగంగా స్థానిక విద్యావనరుల కేంద్రంలో మండల స్థాయి పద్య పోటీలను మంగళవారం నిర్వహించారు. ఎం ఈ ఓ పి అచ్యుతరావు, మండల నోడల్ అధికారి జి జె సుందర్ సింగ్, సి ఆర్ పి కె.వి ఎం నాయుడు ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలలో జూనియర్స్ విభాగంలో జీ లతా కర్, కె హిందూ (లక్కవరం హై స్కూల్), డి.శృతి, ఎంపి యుపి స్కూల్, నరసాపురం) ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు విజేతలుగా నిలవగా, సీనియర్స్ విభాగంలో టీ జయ, ఎం హైమావతి (లక్కవరం హై స్కూల్) పి గాయత్రి (చోడవరం హైస్కూల్) విద్యార్థులు ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు సాధించారు. ఎస్ శ్రీనివాసరాజు (లక్కవరం), బి పానిక రోహి, (జన్నవరం) కన్సోలేషన్ బహుమతులను గెలుచుకున్నారు. పద్య పోటీలకు న్యాయనిర్ణేతగా పి సి హెచ్ దొర, పి.వి.రమణి, ఎం.కె లక్ష్మి వ్యవహరించారు..

# పూర్వం పండించే పంటలే మేలు

## ఆదివాసి మిత్ర రైతు ఉత్సవ సభ లో మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ రైతులకు పిలుపు...



పాడేరు : పాడేరు మండలం మోదకొండమ్మ అమ్మవారి ప్రాంగణంలో ఆదివాసి మిత్ర ఆధ్వర్యంలో ఆదివాసి రైతు ఉత్సవ సభ ఆదివాసి మిత్ర కోఆర్డినేటర్ మన్మధ రావు అధ్యక్షతన మగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయనమాట్లాడుతూ.... గిరిజన ప్రాంతంలో పూర్వం పండించే పంటలు ఎంతో మేలని గిరిజన ప్రాంతంలో పండించే ఆహార పదార్థాలు తినటం వల్ల షుగర్ లాంటి వ్యాధులు కూడా రాకుండా గతంలో ఉండేవన్నారు.

పౌష్టిక గా ఉండాలి అంటే గిరిజన ప్రాంతంలో దొరికే దుంపలు ఇతర పిండి పదార్థాలు ఎరువులు లేకుండా వ్యవసాయము చేయటం వల్ల ఆరోగ్యంగా ఉండగలుగుతారన్నారు. దుగ్గిరాల లో దొరకని పసుపు మన ప్రాంతంలో దొరుకుతుందని మన పసుపులో కృక్ మిన్ అనే పదార్థం ఉంటుందని దాని వల్ల గుండెకు సంబంధించిన వ్యాధి రాకుండా చేస్తుందన్నారు. గిరిజన ప్రాంతంలో పూర్వం పండించే అన్ని రకాల గిరిజనులు చేసే విధంగా వెళ్లాలని రైతులను పిలుపునిచ్చారు.

# ఘనంగా దత్తజయంతి అభిషేకాలు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్య క్షేత్రము అన్నవరంలో దత్తజయంతిని పురస్క రించుకుని స్థానిక సుబ్బరాయపురంలో దత్తాత్రేయుని ఆలయంలో బ్రహ్మవిష్ణు మహే శ్వర త్రిమూర్త్యాత్మక స్వరూప శ్రీగురు దత్తాత్రేయునికి ఆలయ అర్చకులు వారణాసి సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో ఉదయం విఘ్నేశ్వర పూజ పంచా మృతాభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం బిల్వార్చన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిపించారు.ఈ కార్యక్రమంలో మహేంద్రవాడ సత్య సాయి జగదీష్ శర్మ, వారణాసి సుబ్రహ్మణ్య శర్మ , భమిడిపాటి కిషోర్ శర్మ ,మహేంద్రవాడ భాస్కర్ శర్మ, తదితరులు నిర్వహించారు. ఈ అభిషేక కార్యక్రమంలో కోవిడ్ నిబం ధనలు పాటిస్తూ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దత్తాత్రేయుని అనుగ్రహాన్ని పొందారు. దత్త నామస్మరణలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు.

# ఫుట్‌బాల్ క్రీడాకారులకు
## 'విల్లూరి ప్రోత్సాహం'




విశాఖపట్నం : ప్రముఖ సంఘ సేవకులు, ఆధ్యాత్మికవేత్త ఎక్స్ వైసిపి యూత్ ప్రెసిడెంట్ విల్లూరి భాస్కరరావు క్రీడాకారులకు అండగా నిలిచారు. రూ.10 వేలు అందించి, వారికి చేయూత అందించారు. క్రీడలకు, క్రీడాకారులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. టోర్నమెంట్ లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. విశాఖ, దక్షిణ నియోజకవర్గం 35వ వార్డు, ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడి యంలో.. స్వర్గీయ ద్రోణంరాజు శ్రీనివాస్ ఫుట్బాల్ టోర్నమెంట్లో.. పోటీ పడుతున్న క్రీడాకారులతో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని యువ క్రీడాకారులకు జగనన్న ఎంతగానో ప్రోత్సాహం అందిస్తున్నారు కొనియాడారు.. యువత లో దాగున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఇటువంటి టోర్నమెంట్లు ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. యువ క్రీడాకారులకు ఇదో సువర్ణ అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు..

### సొంత ఇంటి కల సాకారం చేసిన ఘనత
## సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుంది

భీమునిపట్నం : నవరత్నాలు పేదలందరికి ఇల్లు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని వై యస్ ఆర్ జగనన్న కాలనీలకు శంకుస్థాపన చేశారు. అనంతరం పేద ప్రజలకు ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు. మండలంలోని అన్నవరం, అమనాం,

పెదనాగమయ్య పాలెం, చిప్పాడ, తాళ్లవలస, పలు గ్రామాల్లో వెయ్యికి పైగా లబ్దిదారులకు మంత్రి చేతుల మీదగా ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమనాం గ్రామంలో ఎనిమిది కోట్ల కు పైగా ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందనీ చెప్పారు. పెదనాగమయ పాలెం లో ప్రతి వారం అధికారులు, నాయకులు సమావేశం నిర్వహించి స్థానిక సమస్యలను పరిష్కరించాలని అన్నారు. పింఛన్లు రాని వారు ఎవరైనా ఉన్న, సదరన్ సర్టిఫికెట్స్ ఇంకా ఎవరికైనా రావాల్సి ఉంటే దరఖాస్తు చేసుకోవాలనీ అన్నారు. గత ప్రభుత్వాలు మత్స్యకారులను ఓటుబ్యాంక్ వాడుకున్నాయనీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మత్స్యకారుల కష్టాలను చూసి కార్పొరేషన్ చైర్మన్ ని నియమించారని.. అంతేకాకుండా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు.నిర్వహిస్తున్నామనీ అన్నారు. ఒక సంవత్సరం లోనే ఒక మత్స్యకారులకు నాలుగు పదవులు ఇచ్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందనీ తెలిపారు. భీమిలీలో ఉన్న మత్స్యకారులు వేటకు వెళ్ల వచ్చని,సీఎం మహిళా పక్షపాతి అనీ, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టా, సంక్షేమ పథకాలు అందిస్తున్నామనీ చెప్పారు. అర్హత ఉండి ఇళ్ల పట్టా రాకపోతే ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకుంటే 90రోజుల్లో ఇళ్ల పట్టా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార కార్పోరేషన్ చైర్మన్ కోలా గురువులు, ఆర్డీవో కిషోర్, భీమిలి మార్కెట్ కమిటీ చైర్మన్ దాట్ల పెదబాబు, ఎంపిపి అభ్యర్థి వాసు రాజు, రఘు అధికారులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



*నివర్ తుఫాను ఇన్ పుట్ సబ్సిడీ, 3వ విడత వైస్సార్ రైతు భరోసా పెట్టుబడి రాయితీని రైతులకు అందించే కార్యక్రమంలో భాగంగా రాష్టముఖ్యమంత్రి వైస్ జగన్మోహనరెడ్డి గొల్లపూడి నుండి శనివారం జిల్లా కలెక్టర్లు, మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు గుడివాడ మున్సిపల్ కార్యాలయం నుండి హాజరయిన డెప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్, మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు (నాని), కలెక్టర్ ఇంతియాజ్, జాయింట్ కలెక్టర్ మాధవిలత, ఆర్డీఓ శ్రీనుకుమార్ తదితరులు పాల్గొన్నారు.*

# ఆరోగ్యకరమైన నిత్యావసర వస్తువులు (ఐఎంసి) విక్రయాలు..



పాడేరు : ఆరోగ్యకరమైన నిత్యవసర వస్తువులు ఐ ఎం సి ప్రొడక్ట్ మార్కెటింగ్ విక్రయాల కేంద్రాన్ని స్థానిక సుబ్బారావు షాపింగ్ కాంపెక్స్ వద్ద మంగళవారం ప్రారంభించారు. ఐ ఎమ్ సి ప్రోడక్ట్స్ నిత్యావసర వస్తువులు విక్రయాల కేంద్రం వద్ద వినియోగదారుల అందుబాటులో ఉంటుందన్నారు. ఐ ఎం సి వస్తవులు, ఆరోగ్యకరమైన ఆయుర్వేద ప్రోడక్ట్ ప్రతి ఒక్కరు, గృహాల్లో వాడుకోవచ్చన్నారు. ఐఎంసి ప్రొడక్టు వినియోగించట వలన మనిషి సంపూర్ణ ఆరోగ్యాంగా జీవించడానికి ఉపయోగ పడుతుందన్నారు. కేంద్రం వద్ద పలు రకాల ప్రొడక్ట్ లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఐ ఎం సి పూర్తిగా ప్రకృతి ఆయుర్వేద వనమూలికలతో తయారైన ప్రొడక్టులన్నారు. ప్రొడక్టు వినియోగం వలన ఆరోగ్యదాయకం గా ఉండాలని కంపెనీ యజమానులు పేర్కొన్నారు. ఈ ప్రోడక్ట్ వినియోగం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు స్థానిక ప్రోడక్ట్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

## దీవీస్ నిర్మాణం అడ్డుకోవాలి : జనసేన



కాకినాడ : వివాదాస్పదంగా ఉన్న దీవీస్ పరిశ్రమ నిర్మాణం అడ్డుకోవాలని జనసేన పార్టీ కోరింది. ఈమేరకు మంగళవారం జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ అద్నాన్ నయీమ్ అస్మి కి వినతిపత్రం అందజేశారు. జనసేన పార్టీ పీఏసీ సభ్యులు పంతం నానాజీ ఆధ్వర్యంలో తొండంగి మండలం కొత్తపాకల,పంబదిపేట గ్రామస్తులు,రైతులు కలిసి వినతి పత్రం అందించారు.


# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు బైక్ ర్యాలీ సక్సెస్

*- మాజీ మంత్రి అయ్యన్న కి బుద్ధుందా, బుర్ర లేదా అంటూ తీవ్ర స్థాయిలో విమర్శలు*

*- మాజీ ఎమ్మెల్యే అనిత సంస్కారం, సంసారం గురించి అందరికీ తెలిసిందేనని ఎద్దేవా*

*- మాడుగుల నుండి రామానాయుడు నర్సీపట్నం వచ్చి ఏం చేయగలరు ప్రశ్న*

నర్సీపట్నం : ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సంక్షేమ పథకాలకు కృతజ్ఞతగా నర్సీపట్నం ఎన్నడూ లేని విధంగా సి బి ఎన్ కాంపౌండ్ నుండి పెద్ద బొడ్డేపల్లి జంక్షన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ ర్యాలీకి విశేష స్పందన లభించింది. నాలుగు మండలాల పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు మున్సిపాలిటీ నుండి ముఖ్య నాయకులు ప్రణాళిక బద్ధంగా సమీకరణ చేసి సభను విజయవంతం చేశారు. ఎమ్మెల్యే అభీద్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ....అయ్యన్నపాత్రుడు పై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు కొన్ని సందర్భాల్లో బుద్ధుందా.... బుర్ర ఉందా.... అంటూ వ్యంగ్యాస్త్రాలను విడిచిపెట్టారు. మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత సంస్కారం గురించి, సంసారం గురించి ఇక్కడ అందరికీ తెలుసన్నారు. అటువంటి ఆమె మాట్లాడటం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని హాస్యాస్పదంగా మాట్లాడారు. మాడుగుల నుండి రామానాయుడు వచ్చి నర్సీపట్నం మాట్లాడటంలో డ్రామానాయుడు గా పేర్కొన్నారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు మంచివో, కాదో మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు తెలియజేయాలని ప్రశ్నించారు. ఎమ్మెల్యే తో ప్రజలు, కార్యకర్తలు, నాయకులు ఉత్సాహంగా పాల్గొని కేరింతలు కొట్టారు. పట్టణ సీఐ స్వామి నాయుడు ఆధ్వర్యంలో ఎటువంటి ట్రాఫిక్కు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. అంబులెన్సు కు దారి ఇచ్చే క్రమంలో ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకున్నారు.



రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన దృశ్యం



బైక్ ర్యాలీ లో పాల్గొన్న ఎమ్మెల్యే, నాలుగు మండలాల పార్టీ నాయకులు, టౌన్ నాయకులు

## ఫ్రెండ్స్ వాకర్స్ అధ్యక్షుడిగా బ్రహ్మాజీ నియామకం



మధురవాడ : పీఎంపాలెం ఫ్రెండ్స్ వాకర్స్ అసోసియే షన్(పీఎం పాలెం) 2021వ సంవత్సరానికి నూతన కార్యవర్గ అధ్యక్షుడిగా కె.వి.ఎన్.వి. బ్రహ్మజి ఎన్నికయ్యారు. ఈ మేరకు ప్రస్తుత అధ్యక్షులు కె.ఎన్.పి.చక్రవర్తి అధ్యక్షతన మంగళవారం తులసీనగర్ పార్కులో జరిగిన కార్యవర్గ సమావేశంలో అధ్యక్షుడితో పాటు మిగిలిన కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో సీనియర్ వాకర్స్ జి.రోసిరెడ్డి, ఐజాక్, ప్రభాకర్, వెంకట్రాజు, సుభాని, బుజ్జి, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పర్వతకు
# ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు

**- పత్రికా ముఖముగా ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పదిలం బెన్నబాబు, ఆంద్ర వర ప్రసాద్‌రావు**



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రత్తిపాడు నియోజక వర్గం ఎమ్మెల్యే పర్వత.పూర్ణచంద్ర ప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ సంవత్సరం ఆయన జన్మ దినోత్సవ వేడుకలకు దూరంగా ఉన్నందున బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరపున పత్రికా ముఖముగా సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,న్యూస్99 రిపోర్టర్ పదిలం.బెన్నబాబు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అదే విధంగా జాతీయ చేనేత ఐక్యవేదిక ప్రత్తిపాడు నియోజకవర్గం కన్వీనర్,బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆంద్ర.వర ప్రసాద్ రావు కూడా ప్రతికా ముఖముగా ఎమ్మెల్యే పర్వత కు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ఇంటి పన్నుల పెంపుదల నిర్ణయం విరమించుకోవాలి

**సచివాలయం లో వినతిపత్రం అందించిన నాయకులు**



పెద్దాపురం : రాష్ట్ర ప్రభుత్వం పెంచబోతానని ప్రకటించిన ఇంటిపన్నులు, మంచినీటి కుళాయిల పన్ను, చెత్తపైన పన్నును విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ 15,16 వార్డు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ పట్టణ పౌర సమాఖ్య ఆధ్వర్యంలో సచివాలయంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కన్వీనర్ సిరపురపు శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణ ప్రజలపై కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలతో ఇంటి పన్నులు పెంచడానికి రంగం సిద్ధం చేసిందని అన్నారు. స్థానిక సంస్థలు లేకుండా బారాలు పెంచడం దుర్మార్గమని అన్నారు. రాజ్యాంగంలోని 73,74 అధికరణలను నాశనం చేయ్యడమే అవు తుందని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడు కోవాలని కోరారు. పట్టణ ప్రాంతంలోని వార్డుల్లో ఇంటింటికి తిరిగి సంతకాలు చేయించారు. ఆ సంతకాలతో కూడిన వినతి పత్రాన్ని సచివాలయంలో అంద జేసారు. ఈ కార్యక్రమంలో డి.కృష్ణ, ఆర్.వీర్రాజు, రొంగల సుబ్బలక్ష్మి, ఎన్.నరసింహ మూర్తి, గరగపాటి పెంటయ్య, సిరపురపు మరిడియ్య, డి.క్రాంతి కుమార్ తదితరులు పాల్గోన్నారు.

# సంక్షేమ పథకాలు, నవరత్నాలపై శిక్షణా కార్యక్రమం



మాట్లాడుతున్న ఎంపిడిఒ డేవిడ్‌రాజు

గొలుగొండ : నవరత్నాలు, అన్ని సంక్షేమ పథకాలపై మండల సంక్షేమ, విద్యా సహాయకులకు ఒక్క రోజు శిక్షణా కార్యక్రమం గొలుగొండ ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎస్.డేవిడ్‌రాజు, ఈవోపిఆర్‌డి ఎల్.సీతయ్య, ఏడి ఎం.రామచంద్రనాయుడు, డబ్ల్యూహెచ్ఒ ఆర్.బాపునాయుడు, గొలుగొండ సెక్రటరీ రఘురామ్, మండల వెల్ఫేర్, ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



కొయ్యూరు : కొయ్యూరు మండలం తూరబాలగెడ్డ ఘాట్ రోడ్డు వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం చెందాడు. నర్సీపట్నం నుంచి చింతపల్లి వెళుతున్న లారీ ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొంది. ఈ ప్రమాదంలో బైక్ నడుపు తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వ్యక్తి జి.మాడుగుల మండలం బలిజి పేటకు చెందిన ప్రసాదరావుగా గుర్తించారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అర్హులైన వారందరికి ఇళ్ల పట్టాలు పంపిణీ

**నాతవరం తహశీల్దార్ జానకమ్మ**



నాతవరం : అర్హులైన వారందరికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్నారని నాతవరం తహశీల్దార్ జానకమ్మ తెలిపారు. మంగళవారం మండలంలో చమ్మచింత గ్రామంలో పొట్టినాగేంద్రపాలెం, కురువాడ గ్రామానికి చెందిన 117 మంది లబ్ధిదారులకు వైసిపి నాయకులు అంకంరెడ్డి జమీలుతో కలిసి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ అర్హులైన వారందరికి ఇంటి స్థలాలు అందజేస్తున్నామన్నారు. ఇంకా ఎవరైనా అర్హత కలిగి ఉంటే దరఖాస్తు చేసుకుంటే 90 రోజుల్లో ఇంటి స్థలం మంజూరు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సత్యనారాయణ, ఆర్ఐ చిన్నబ్బాయి, మైనం భాస్కర్‌బాబు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్77 రద్దు చేయాలి

**- విద్యార్థులందరికి విద్యాదీవేన, అమ్మఒడి వర్తిపజేయాలి**

**- ఏబివిపి రాష్ట్ర కన్వీనర్ పాంగి మత్స్య కొండబాబు**



పాడేరు : : ఏబీవీపీ ఆధ్వర్యంలో పాడేరు లో అత్యవసర సమావేశం నిర్వహించరు ఈ కార్యక్రమం లో ఏబీవీపీ రాష్ట్రగిరిజన విద్యార్థుల కన్వీనర్ పాంగి. మత్స్య కొండ బాబు మాట్లాడుతూ.... రాష్ట్ర వ్యాప్తంగా చదుతున్న గిరిజన విద్యార్థులందరికి అమ్మ ఒడి పథకాన్ని వర్తింప జేయాలి.

జీవో నెంబర్ 77 ను రద్దు చేయాలన్నారు.రాష్ట్రం లో 10 ఎకరాలు భూమి కలిగిన గిరిజన కుటుంబాలలోని విద్యార్థులకు భూమి ఎక్కువ వుంది అనే కారణం తో అమ్మ ఒడి పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేసి, నెల వారి రేషన్ సరుకులు కూడా నిలుపు దళ చేశారు, దీనితో అనేక కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు, వాస్తవానికి 10 ఎకరాలు భూమి వున్నా, అది అన్న తమ్ముళ్ల వాటాలు చేసుకొనిది, మరియు అంత కొండా పోడు, మెట్ట భూమి దానివల్ల గిరిజన కుటుంబాలకు వచ్చేది చాలా తక్కువ ఆదాయం, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం సాధ్య సాధ్య లను పరిశీలించి అందరికి అమ్మ ఒడి పథకం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు.గతం లో దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేద, బడుగు, బలహీన, వర్గాల పిల్లలందరూ ఉన్నత చదువులు చదవాలని ఫీజు రియంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకురావడం తో వేలమంది విద్యార్థులు ఉన్నత చదువులు బి టెచ్ ఎమ్ టెచ్ ఎమ్ పర్మాసి ఎమ్ బి ఎ ఎమ్ సి ఎ పీజీ తదితర కోర్సులు కన్వీనర్ కోటాలో చదువుకుని, మంచి స్థితిలో వున్నారన్నారు. నాడు తండ్రి ప్రవేశపెట్టిన పథకాన్ని, నేడు తనయుడు తూట్లు పొడుస్తూ లక్షల మంది విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు. ప్రభుత్వ కళాశాల లో సీట్లు దొరకని విద్యార్థులు కన్వీనర్ కోట లో ప్రయివేట్ కళాశాల లో చేరి ఉన్నత విద్యను అభ్యసించే వారు, కానీ ఈ విద్య సంవత్సరం నుంచి జగనన్న విద్యా ధివేనా, వసతి దీవెన పథకాలను ప్రభుత్వకళాశాల లకు మాత్రమే వర్తింప జేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది, దీని వలన ప్రయివేట్ కళాశాల లో ఉన్నత విద్య ను అభ్యసించే విద్యార్థులు ఆర్థిక భారం తో ఉన్నత విద్యకు దూరం అవడం శోచనీయం, కాబట్టి కన్వీనర్ కోట (జగనన్న విద్య దీవెన) ను ప్రయివేట్ కాలేజీ లకి కూడా వర్తింప జేయాల్సిన అవసరం ఎంతైనా వుంది అని పేర్కొన్నారు.. మాట తప్పను, మడమ తిప్పను అనే గౌరవ ముఖ్య మంత్రి పేద, బడుగు, బలహీన విద్యార్థులు పై ఈ విధమైన అనాలోచిత నిర్ణయాలను తీసుకోవడం ఆపాలని, లేనిచో ఏబీవీపీ ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమాలకు పిలునిస్తూ, నియోజకవర్గం ఎమ్మెల్యే ల ఇళ్లను ముట్టడి చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమం లో ఏబీవీపీ రాష్ట్ర కార్యసమితి సభ్యులు అంగనైని. ఆనంద్, నగర కార్యదర్శి బి.సాయి, నగర కార్యవర్గ సభ్యులు మహేష్, వినోద్, కళ్యాణ్, చంటి, తమన్ పాల్గొన్నారు.

# పెదముషిడివాడలో ఇండ్ల పట్టాలు పంపిణీ

**ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అదీప్‌రాజ్ హాజరు**





పరవాడ : పరవాడ మండలం పెదముషిడివాడ, కన్నూరు గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాలు లో భాగంగా ''పేదలందరికి - ఇల్లు'' కార్యక్రమానికి నేడు అర్హులైన పేదవాడికి సొంత ఇల్లు అనే నిర్ణయంతో అర్హులైన లబ్ధిదారులకు ఇల్లు పట్టాలు ఇచ్చే కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు చేతుల మీదుగా గృహ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం లబ్ధిదారుల అందరికి ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పెందుర్తి శాసనసభ్యులు అదీప్ రాజ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ మొత్తం సుమారు 31 లక్షల మంది పేదలకు ఇల్లు ఇవ్వనున్నారు. అలాగే పెందుర్తి నియోజకవర్గంలో 6,990 ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది అని చెప్పారు. అదే విధంగా పరవాడ మండలం లో 2,052 ఇళ్ల పట్టాల లబ్ధిదారులు వున్నారు అని చెప్పారు. పెదముషిడివాడ 200 , కన్నూరు లో 86 మంది లబ్ధిదారులు వున్నారు అని చెప్పారు.అలాగే పరవాడ మండల గ్రామాల్లో మొదట విడతగా పేదవాళ్లకు ఇచ్చే ఇళ్ల స్థలాలుకు నేడు శ్రీకారం చుట్టమన్నారు. తొలి విడతగా ఇచ్చే ఇళ్ల పట్టాలు కేవలం కాదని ఇది నిరంతర ప్రక్రియ అని నేడు లబ్ధిదారుల్లో మీ పేరు లేకున్నా మీరు అర్హులు అయితే మీరు అప్లికేషన్ పెట్టుకున్న 90 రోజుల్లో మీకు ఇల్లు పట్టాలు రావడం ఖాయమని ఎమ్మెల్యే అదీప్ రాజ్ అన్నారు. కేవలం ఇల్లు స్థలమే కాదని కట్టుకోడానికి బ్యాంకు సహకారం కూడా ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర సిఇసి సభ్యులు పైల శ్రీనివాసరావు , రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బైలపుడి భగవాన్ జై రామ్ , పరవాడ జడ్పీటీసీ అభ్యర్థి పి.ఎస్ రాజు, పరవాడ తహసీల్దార్ బి.వి రాణి , పరవాడ ఎం.పీ.డీ.ఓ హేమ సుందరరావు, ప్రభుత్వ అధికారులు, పల్లా అప్పారావు, ఎం.కిరణ్ చంద్, ఒమ్మి అర్జునరావు, కలవలిపల్లి సత్యనారాయణ, నందవరపు శ్రీను,మారేడిపూడి వినోద్ కుమార్, కోరుకొండ వెంకటరమణ, మడక సూరిబాబు, మడక గణేష్, గొల్లవిల్లి శ్రీను, గంతకోరు రవి, పరవాడ మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ కోన రామారావు, పల్లా గోవింద్ గ్రామ వాలంటీర్స్, సచివాలయం సిబ్బంది, పట్టా లబ్ధిదారులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డితో ఎంపీ మాధవి భేటీ

కొయ్యూరు : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయ్ సాయిరెడ్డి, టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డితో అరకు ఎంపి గొడ్డేటి మాధవి వేర్వేరుగా భేతి అయ్యారు. మంగళవారం ఢిల్లీలోని పార్లమెంట్ సెంట్రల్ హాల్లో మొదటిగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డితో భేటీ అయిన ఎంపి అరకు పార్లమెంట్ పరిధిలోని పలు ప్రధానమైన సమస్యలపై క్లుప్తంగా చర్చించారు వీటిపై దృష్టిసారించి త్వరితగతిన పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు వైవి.సుబ్బారెడ్డితో భేటీ అయి పర్యాటక రంగంలో దూసుకు వెళ్తున్న మన్య ప్రాంతానికి మరింత ప్రాముఖ్యత చేకూరే విధంగా తిరుమల తిరుపతి దేవస్థానం వారు ముందుకు వచ్చి పర్యాటకులను మరింత ఆకట్టుకునే విధంగా శ్రీవారి దేవాలయాన్ని, టిటిడి కళ్యాణ మండపాన్ని నిర్మించి మన్య ప్రాంతంలో కూడా శ్రీవారి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పర్యాటకులను ఆకర్షించే విధంగా ఏర్పాటు చేసి పర్యాటక రంగంలో మన్య ప్రాంతానికి మరింత బలం చేకూరే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వైవి.సుబ్బారెడ్డి రానున్న టీటీడీ కమిటీ బోర్డు మీటింగ్‌లో దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ఎంపీకి హామీ ఇచ్చారు.



విజయసాయిరెడ్డితో ఎంపీ మాధవి



టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డితో మాట్లాడుతున్న ఎంపీ మాధవి

# అనుమతులు లేని అక్రమకట్టడాలను వెంటనే అధికారులు ఆపించాలి

**గిరిజన సంఘం నాయకులు దీసరి గంగరాజు**




అనంతగిరి : మండలం కొండిభ పంచాయతీ పరిధిలోని డముకు గ్రామ సమీపంలో భారీగా జరుగుతున్న అక్రమ కట్టడాలను ఆపాలని గిరిజన సంఘం ఆధ్వర్యంలో అనంతగిరి తహసీల్దార్ ఎమ్. వెంకట వరప్రసాద్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు కిల్లో. మోస్య. డి. గంగరాజు మాట్లాడుతూ భారి ఎత్తున జరుగుతున్న అక్రమ కట్టడాలను పెద్ద పెద్ద భవంతులు కడుతున్నారు. పంచాయతీ పరిధిలో గ్రామ సభతో కూడిన పంచాయతీ ఎప్రోల్ లేదు. పీసా చట్టం ప్రకారం గ్రామ సభ అనుమతి తప్పనిసరిగా ఉండాలి కానీ పీసా అనుమతులు లేవు గ్రామసభలు లేవు. పంచాయతీ సెక్రటరీ మాత్రం సమావేశాలు ఏర్పాటు చేసినట్టు అనుమతులు మంజూరు చేసి ఉన్నారు. అక్రమ నిర్మాణాలను ప్రోత్సాహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్ ఎండ్ బీ రోడ్డు ఆక్రమణ దారులకు చెట్లు అక్రమంగా నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ప్రస్తుతం జరుగుతున్న కరకవలస రెవెన్యూ సర్వే నెంబరు 21లో జరుగుతున్న అక్రమ కట్టడాలను ఆపాలని డిమాండ్ చేయడం జరిగింది.

# రైతులంటే ప్రేమ, మమకారం, బాధ్యతతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నాము : సీఎం జగన్




శ్రీకాకుళం : రైతులపై ప్రేమ, మమకారంతో, బాధ్యతతో అనేక కార్యక్రమాలు చేపడుతున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. వైయస్సార్ రైతు భరోసా మూడవ విడత పంపిణీ కార్యక్రమంను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి మంగళ వారం ప్రారంభించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ వైయస్సార్ రైతు భరోసా పి. ఎం. కిసాన్ పథకం కింద రైతులకు, అర్హులైన కౌలు రైతులకు సాగుదార్లకు ఏటా రూ.13,500 చొప్పున, అయిదేళ్లలో రూ.67,500 అందించడం జరుగు తోందన్నారు. రాష్ట్రములోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులకు, దేవాదాయ, అటవీ భూములు సాగు చేసుకుంటున్న రైతులకు కూడా అంతే మొత్తం సహాయాన్ని రైతు భరోసాగా అందించడం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. రైతు భరోసా సొమ్మును "వైయస్సార్ రైతు భరోసా పి.ఎం.కిసాన్ పథకం" క్రింద మొదట విడతగా - ఖరీఫ్ పంట వేసే ముందు మే నెలలో రూ.7,500బీ రెండో విడతగా - అక్టోబరులో ఖరీఫ్ పంట కోత లేదా రబీ అవసరాలకు రూ. 4000బీ మూడో విడతగా - ధాన్యం ఇంటికి చేరేవేళ, సంక్రాంతి పండగ సందర్భముగా రూ. 2,000 ఇవ్వడం జరుగుతోందన్నారు. 2019-20 సంవత్సరములో "వైయస్సార్ రైతు భరోసా - పి.ఎం. కిసాన్ పథకం"కింద, రాష్టములోని 46.69 లక్షల రైతు కుటుంబాలకు రూ. 6,534 కోట్లు ఆర్థిక సహాయంగా అందిచడం జరిగిందన్నారు. 2020-21 సంవత్సరంలో మొదటిస రెండవ విడతలో రాష్ట్రములోని 50.47 లక్షల రైతు కుటుంబాలకు రూ.5,805 కోట్ల మొత్తాన్ని జమ చేయడం జరిగిందన్నారు. 2020-21 సంవత్సరం మూడవ విడతలో రాష్ట్రములోని 51.59 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1120 కోట్ల మొత్తాన్ని జమ చేయడం జరిగిందన్నారు. 18 నెలల కాలంలో రైతుల కోసం రాష్ట్రంలో రూ.61,400 కోట్లు ఖర్చు చేసామని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ అందించుటకు 10 వేల మెగా వాట్ల సోలార్ పవర్ కు టెండర్లు పిలిచామని ముఖ్య మంత్రి చెప్పారు. 2019-20 సంవత్సరములో "వైయస్సార్ రైతు భరోసా - పి.ఎం.కిసాన్ పథకం"కింద శ్రీకాకుళం జిల్లాలోని 3.34 లక్షల రైతు కుటుంబాలకు రూ.450.98 కోట్లు ఆర్థిక సహాయంగా అందిచడం జరిగింది. 2020-21 సంవత్సరంలో రెండు విడతల్లో శ్రీకాకుళం జిల్లాలోని 3.68 లక్షల రైతు కుటుంబాలకు రూ. 423 కోట్ల మొత్తాన్ని జమ చేయడం జరిగింది. 2020-21 సంవత్సరంలో మూడవ విడతగా శ్రీకాకుళం జిల్లాలోని 3.81 లక్షల రైతు కుటుంబాలకు రూ. 85.78 కోట్ల మొత్తాన్ని జమ చేయడం జరిగింది. ఇందులో గ్రీవిన్స్ లో పెట్టిన 12,801 మంది రైతులను కూడా పరిగణనలోకి తీసుకోవడం ప్రత్యేక అంశంగా చెప్పవచ్చును. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాసన సభాపతి తమ్మినేని సీతారాం, మాజీ కేంద్ర మంత్రి డా.కిల్లి కృపారాణి, జిల్లా కలెక్టర్ జె నివాస్, జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్, వ్యవసాయ శాఖ జెడి కె.శ్రీధర్, ఎడి ఆర్.రవి ప్రకాష్., ప్రకాష్, మహిళా సంఘాల సభ్యులు సుగుణ,ఎచ్చెర్ల మండలం పెద్ద కొంగరాం కు చెందిన గుండ ఫాల్గుణ ఆమదాలవలస మండలం లొద్దలపేట కు చెందిన పూజారి వెంకట కాంతారావు, సమగ్ర శిక్షా అభియాన్ ఏపిసి పి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.




# వస్తువుల కొనుగోలులో వినియోగదారులకు మోసం జరిగితే వినియోగదారుల రక్షణ చట్టం ఉపయోగించుకోవాలి

ఆర్డీవో ఎస్.మల్లిబాబు




పెద్దాపురం : వస్తువుల కొనుగోలులో విని యోగదారులకు మోసం జరిగితే వినియోగదారుల రక్షణ చట్టం ఉపయోగించు కోవాలని ఆర్డీవో ఎస్. మల్లిబాబు తెలిపారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో జాతీయ వినియోగదారుల దినోత్సవం-2020సందర్భంగా వినియోగదారుల రక్షణ చట్టం 2019 పై పెద్దాపురం వినియోగదారుల సంఘము ప్రెసిడెంట్ బి.సూర్యనారాయణ మూర్తి అధ్యక్షతన జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో పాల్గొని మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసిన వస్తువులలో మోసం జరిగినట్లు గుర్తిస్తే వినియోగదారుల రక్షణ చట్టం ప్రకారం వారిపై కేసు నమోదు చేయవచ్చని అన్నారు. వస్తు ఉత్పత్తి నాణ్యతలోను ,రేటు లోను, తదితర విషయాల్లో వినియోగదారులు మోసపోతూ వుంటారు. ఈ మోసం నుండి మన వస్తువులకు రక్షణ కల్పించాలంటే వినియోగ దారుల రక్షణ చట్టం 2019 అనేక మార్గదర్శకాలను నిర్దేశించింది, వీటిని తెలుసుకుని నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేసుకోవచ్చని అన్నారు. వినియోగదారుల కు ఈ చట్టంపై పూర్తి స్థాయిలో వినియోగదారుల సంఘము పనిచేస్తుందని తెలిపారు.

అనంతరం వినియోగదారుల రక్షణ చట్టం 2019 పుస్తకాన్ని ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారుల చైర్మన్ బి.రమాదేవి, ఎయసుఒ ప్రసాద్ బి.సత్య నారాయణ రాజు, జిల్లా కన్వీనర్ బి.హెచ్. యస్.యన్ మూర్తి, లీగల్ మెట్రో లాజి ఇన్స్పెక్టర్ పి.సరోజిని, వి.శ్యామల, కె.సుధాకర్,కె. సత్యనారాయణ, ఏ.ఈ గ్యాస్ డీలర్స్ షేక్. స్టేటర్ చౌదరి వినియోగదారులు పాల్గొన్నారు.

# నన్ను ఆదుకోండి...


ముర్రం బాలరాజు

కొయ్యూరు : తనను ఆదుకోవాలని కొయ్యూరు మండలం యు.చీడిపాలెం గ్రామానికి చెందిన ముర్రం బాలరాజు విజ్ఞప్తి చేస్తున్నాడు. ఈయనకు గతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోయి నడవడానికి వీల్లేకుండా పోయింది. ఈయనకు ఇప్పటి వరకు రేషన్ కార్డు, ఆధార్ కార్డు కూడా లేదు. ఎవరైనా అన్నం ఎడితే ఆ పూటకు కడుపు నింపుకొని, ఎవరూ పెట్టకపోతే పస్తులతోనే కాలం గడపాల్సి వస్తుంది. చిన్నపాకలో కాలం వెల్లదీస్తు దుర్భర జీవితం అనుభవిస్తున్నాడు. ఇప్పటికైనా ఎవరైనా సహాయం చేసి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో మార్గశిరమాసోత్సవములు



విశాఖపట్నం : మార్గశిరమాసోత్సవములు-2020-21 నగరంలో గల శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో తేది.15-12-2020న ప్రారంభమైన మార్గశిరమాసోత్సవములు సందర్భంగా శ్రీ చక్రనవ వర్నార్చన, లక్ష్మీ హెూమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహా విద్యా పారాయణ నిర్వహించుట జరిగినది. నేటికి 15వ రోజు మంగళవారం అధిక సంఖ్యలో భక్తులు శ్రీ అమ్మవార్ని దర్శించుకున్నారు.

అన్నధానం: ప్రతి రోజు నిర్వహించు అన్నప్రసాద వితరణ కోవిడ్-19 నిబందనలు కారణమున ప్యాకెట్ల ద్వారా 500 మంది భక్తులకు పంపిణి చేయుట జరిగినది.శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం అభివృద్ధి కొరకు విరాళం ఏలూరు వాస్తవ్యులు శ్రీ సత్తి మోహన రామ రెడ్డి ఆలయ అభివృద్ధి నిమిత్తం రూ. 1,00,503/-లు విరాళం ఆలయ వేదపండితుల వార్కి అందజేయుట జరిగినది. భక్తులకు ప్రత్యేక విజ్ఞప్తి. కరోణ వైరస్ (కోవిడ్-19) కారణంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి మార్గశిర మహెూత్సవములలో కోవిడ్-19 కారణంగా సామాజిక దూరం పాటిస్తూ పరిమిత సంఖ్యలో భక్తులను శ్రీ అమ్మవారి లఘు దర్శనం అనుమతించిన సందర్భంలో భక్తులకు స్లాట్ సిస్టం ఏర్పాటు చేసినప్పటికీ గ్రామీణ మరియు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు స్లాట్ స్లిప్ పొందలేని పరిస్థితుల్లో గ్రామీణ మరియు దూర ప్రాంతం నుండి శ్రీ అమ్మవారి దర్శనం మనకు విచ్చేయు భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన టికెట్ సెల్ ఏర్పాటు చేసి సదరు సెల్ ద్వారా వంద రూపాయలు ప్రత్యేక దర్శనం టికెట్లు జారీ చేయుటకు దేవస్థానం వారు ఏర్పాటు చేసి ఉన్నారు. భక్తులు ఈ సౌకర్యం ఉపయోగించుకోవలసిందిగా కోరడమైనది శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారికి సువర్ణ పుష్పములతో-అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో తేది: 22-12-2020 మంగళవారం స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధన) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక పూజ ఉదయం. 7.00 గం..ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించుట జరిగినది. ఈ పూజలో 32 ఉభయదాతలు పాల్గొనారు.

**త్రికాల పంచామృతాభిషేకం:** నేటి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి త్రికాల పంచామృతాభిషేకం సేవలో 28 మంది ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజ ఆసక్తి గల భక్తులు మార్గశిర లక్ష్మీ వారంలలో రూ. 7500/-, లక్ష్మీవారం మినహా మిగతా రోజులలో రూ. 2500/- చెల్లించి పూజలో పాల్గొనవచ్చును. ఆంధ్ర బ్యాంక్, కొత్తరోడ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అకౌంట్ నెం060810011006691 . IFSC కోడ్ : ANDB 0000608లో చలించవచ్చును. ఆన్లైన్ ద్వారా ట్రాన్స్ ఫర్ చేసినవారు మీ యొక్క ట్రాన్సాక్షన్ వివరములు, పూజ జరిపించవలసిన వారి పేరు, గోత్రనామాలు, పూర్తి చిరునామా, ఫోన్ నెంబరు. ఈ క్రింద వాట్సా ప్ నెంబర్లు: 9550758133, 63022260299, 9291284550.





# స్వర్గీయ 'ద్రోణం'కు..ఘన నివాళులు

## నిరుపేద కుటుంబాలకు..కూరగాయలు పంపిణీ ఘనంగా అన్నదానం..



విశాఖపట్నం : స్వర్గీయ ద్రోణంరాజు సత్యనారాయణ కు..శ్రీ స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఘనంగానివాళులర్పిం చింది. ద్రోణంరాజు శ్రీవాత్సవ చేతులమీదుగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టింది. ద్రోణం రాజు వర్ధంతి సందర్భంగా.. ద్రోణంరాజు శ్రీవాత్సవ ఆయన శిలా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

శ్రీ స్వామి వివేకానంద జయంతి ఉత్సవాల్లో .. పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. ఘనంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. స్వర్గీయ ద్రోణంరాజు సత్య నారాయణ... పేద ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన మహెూన్నతమైన వ్యక్తి అని సంస్థ అధ్యక్షుడు సూరాడ కొనియాడారు.

వివేకానంద సంస్థకు.. ఎంతో సహాయ సహకారాలు అందించారని, అన్ని వేళల్లోనూ అండగా నిలిచారని.. సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు గుర్తుచేశారు.

### లచ్చన్నపాలెంలో పారిశుద్య సమస్య

మాకవరపాలెం : లచ్చన్నపాలెం గ్రామంలో పారిశుద్యం అధ్వాన్నంగా తయారైంది. గ్రామానికి ఆను కొని చెత్త కుప్పలు తెప్పలుగా పడిఉన్నాయి. లచ్చన్న పాలెం గ్రామంలో మాత్రం పారిశుద్ధ్యం అధ్వా నంగా తయారైంది. దీనిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం.

# న్యూ ఇండియా ఉద్భవిస్తోంది మరియు సవాలు సమయాల్లో ప్రజా సంబంధాలు ఎక్కువ పాత్ర పోషించాల్సి ఉంది

*42 వ అఖిల భారత ప్రజా సంబంధాల సమావేశం - డాక్టర్ రమేష్ పోఖారియల్ "నిశాంక్, కేంద్ర విద్యాశాఖ మంత్రి*




అహ్మదాబాద్ (న్యూఢిల్లీ) : ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రపంచ నాయకుడిగా భారత్ ముందుకు సాగుతోంది మరియు భారతదేశ దృష్టిని వాస్తవికతకు అనువదించడంలో ప్రజా సంబంధాలు కీలక పాత్ర పోషించాల్సి ఉంది. "ఎమర్జింగ్ న్యూ వరల్డ్, పోస్ట్ - కోవిడ్- 19: పబ్లిక్ రిలేషన్స్ ఇన్ యాక్షన్ ". కరోనా మరియు ఇతర జాతీయ సమస్యలపై అవగాహన కల్పించడంలో పిఆర్ఎస్ఐ చేసిన కృషిని అభినందిస్తూ, డాక్టర్ నిషాంక్ మాట్లాడుతూ, భారతీయ సంప్రదాయ విలువలు, యువత శక్తి, సాంకేతిక నైపుణ్యాల బలం మీద కరోనాకు దూరంగా ఉంటే, భారతదేశం ప్రపంచ నాయకుడిగా ఎదగగలదని అన్నారు. భారతదేశానికి కొత్త ముఖాన్ని నిర్మించనున్న నూతన విద్యా విధానం, ఆత్మనీర్భర్ భారత్ అభియాన్ దేశ యువతను శక్తివంతం చేస్తాయని డాక్టర్ నిశాంక్ అన్నారు. సదస్సు ప్రారంభ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఇండియన్ ఆయిల్ చైర్మన్ శ్రీ శ్రీ మాధవ్ వైద్య సంస్థాగత లక్ష్యాలను సాధించడానికి, ప్రజా సేవలను కొనసాగించడానికి, కోవిడ్ -19 గురించి అవగాహన కల్పించడానికి మరియు సురక్షితమైన పని సంస్కృతిని ప్రోత్సహించడానికి మహమ్మారి కాలంలో ప్రజా సంబంధాలు మరియు కమ్యూనికేషన్ నిపుణులు పోషించిన పాత్రను ప్రశంసించారు. . పబ్లిక్ రిలేషన్స్ బృందాలు సృజనాత్మకంగా సంస్థాగత కార్యక్రమాలను వాటాదారులకు తీసుకువెళ్లాయి .ఇన్డియన్ ఆయిల్ గురించి ప్రస్తావిస్తూ, కరోనా దేశ వృద్ధి మరియు పురోగతిని ప్రభావితం చేయకుండా చూసేందుకు సేవలు మరియు సామాగ్రిని కొనసాగించడానికి కంపెనీ కట్టుబడి ఉందని చెప్పారు. కట్టుబడి ఉన్న ఇండియన్ ఆయిల్ బృందాలు ఎల్పిజితో సహా పెట్రోలియం ఉత్పత్తులను నిరంతరాయంగా సరఫరా చేసేలా చేశాయి. ఈ కాలంలో కొత్త సదుపాయాలు కూడా ప్రారంభించబడ్డాయి, ఇండియన్ ఆయిల్ యూరో %ఎ×% ప్రొడక్ట్ ను ప్రవేశపెట్టింది మరియు 100 ఆక్టేన్ పెట్రోల్ కూడా గొప్ప ఘనకార్యం అని వైద్య వైద్య తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ గత అధ్యక్షుడు పద్మశ్రీ డాక్టర్ కె కె అగర్వాల్ తన ముఖ్య నోట్ ప్రసంగంలో కోవిడ్ ఇన్ఫెక్షన్ మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరంగా ఇచ్చారు. కొరోనా 7 నుండి 9 రోజులలో మరణించాలిబీ 9 రోజుల తరువాత మీరు పోస్ట్-కోవిడ్ మరియు మీరు అంటువ్యాధి కాదు మరియు సాధారణ రోగిగా మీ చికిత్సను కొనసాగించవచ్చు. పోస్ట్-కోవిడ్ పరిస్థితిలో, మళ్ళీ కరోనా వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి, అయితే ఇది మూడు నెలల తర్వాత జరగవచ్చు. మీకు వ్యాక్సిన్ వస్తే, మీరు దానిని తప్పక ఇవ్వాలి, డాక్టర్ అగర్వాల్ అన్నారు. కరోనా ప్రపంచం మొత్తాన్ని ప్రభావితం చేసిందని పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాథక్ అన్నారు. అంతర్జాతీయ సంబంధాలు, పాలన, కార్పొరేట్ పనితీరు, మార్కెటింగ్, మీడియా మరియు ప్రజా సంబంధాలు. పబ్లిక్ రిలేషన్స్ అంటే కొత్త సవాళ్లు మరియు కొత్త ప్రిస్క్రిప్షన్లను ఆవిష్కరించడం. ఈ వృత్తికి ఆరు దశాబ్దాల సేవలో, పిఆర్ఎస్ఐ కేవలం వృత్తిపరమైన అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించలేదు, కానీ జాతీయ ఆందోళనలు మరియు సామాజిక మంచితో సంబంధం ఉన్న సమస్యలకు కట్టుబడి ఉంది. పీఆర్లో డాక్టరేట్ సాధించిన వారికి నగదు పురస్కారాలను అందజేసే రీసెర్చ్ ఇన్ పబ్లిక్ రిలేషన్స్ను ప్రోత్సహించే కొత్త పథకాన్ని విద్యాశాఖ మంత్రి ఆవిష్కరించారు. అఖిల భారత పిఆర్ కాన్ఫరెన్స్లో వారు పిఆర్ఎస్ఐ జీవిత సభ్యత్వం, సత్కారాలు కూడా పొందుతారని డాక్టర్ పాథక్ తెలిపారు. ఏ వృత్తి అయినా విద్య, పరిశోధనలపై దృష్టి పెట్టడం చాలా ముఖ్యం, ఈ పథకం వృత్తిని అభివృద్ధి చేయడానికి వినయపూర్వకమైన కృషి చేస్తుందని ఆయన అన్నారు. జాతీయ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు శ్రీ నరేంద్ర మెహతా, ఎంఎస్ అను మజుందార్, మిస్టర్ ఉన్మేష్ దీక్షిత్, మిస్టర్ యుఎస్ శర్మ, వై బాబ్జీ, దిలీప్ చౌహాన్ మరియు పిఆర్ఎస్ఐ, అహ్మదాబాద్ చాప్టర్ చైర్మన్, ఆర్ కె సింగ్ ఈ సందర్భంగా మాట్లాడారు.ఈ సమావేశం 2020 డిసెంబర్ 30 న కూడా కొనసాగుతుందని తెలిపారు

# కేంద్ర మంత్రులను కలిసిన టీటీడీ చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి

**- కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, నితిన్ గడ్కరి కి టీటీడీ చైర్మన్ నూతన సంవత్సర శుభాకాంక్షలు**



న్యూఢిల్లీ : కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, నితిన్ గడ్కరిని టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి మంగళవారం ఢిల్లీ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా వారికి శ్రీవారి తీర్థ, ప్రసాదాలు అందించి, డైరీ క్యాలెండర్లను అందజేస్తూ, ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

టీటీడీ చేపట్టిన అనేక కార్యక్రమాల గురించి వారికి వివరించారు.

# ఏయూతో ఎన్‌సిసి ఎంఓయూ అవగాహనా ఒప్పందం

## ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి




ఆంధ్రాయూనివర్సిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంతో నేషనల్ కేడెట్ కార్ప్స్(ఎన్‌సిసి) అవగాహన ఒప్పందం చేసుకుంది. మంగళవారం ఏయూ వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ ఎన్‌సిసి గ్రూప్ విశాఖపట్నం కెప్టెన్ నీరజ్ సిరోహిలు సంతకాలు చేశారు. అనంతరం ఒప్పంద పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఎన్‌సిసి అధికారులకు హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో పిజి డిప్లమో సర్టిఫికేట్లు ప్రధానం చేసే దిశగా ఈ ఎంఓయూ నిలుస్తుందన్నారు.

ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లో పనిచేస్తున్న ఎన్‌సిసి అధికారులకు సర్వీస్ ట్రైనిగ్, ఐదేళ్ల ఉద్యోగ బాధ్యతలు పూర్తిచేసిన వారికి ఈ సర్టిఫికేట్‌ను అందించడం జరుగుతుందన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఎన్‌సిసికి అందిస్తున్న ప్రోత్సాహం పట్ల ఎన్‌సిసి గ్రూప్ కమాండర్ నీరజ్ సిరోహి సంతోషం వ్యక్తం చేశారు. ఆంధ్రవిశ్వ విద్యాలయం సహకారంతో భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలను చేపడతామన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, సెంటర్ ఫర్ డిఫెన్స్ స్టడీస్ సంచాలకులు ఆచార్య కె.నిరంజన్, అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ ఉజ్వల్ కుమార్ ఘటక్,ఎన్‌సిసి అధికారులు డి.టి ఆంతోని, ఎం.డి సజిత్, కె.జె శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవానికి కృషి చేస్తా

**- పేడాడ రమణి కుమారి**



న్యూ ఢిల్లీ : న్యూఢిల్లీలో ఆల్ ఇండియా మహిళ కాంగ్రెస్ నేషనల్ ఎగ్జిక్యూటివ్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కి ఆంధ్ర ప్రదేశ్ నుండి రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి పాల్గొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అహర్నిశలు కృషి చేస్తానని, రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను మరీ ముఖ్యంగా దళిత మహిళపై జరిగిన అత్యాచారం నివారణకి కృషి చేస్తానని రమణి కుమారి తెలిపారు.ఈ కార్యక్రమంలో భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాల కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అందరూ పాల్గొన్నారు.



# వైఎస్ఆర్ క్రికెట్ కప్

# క్రిక్ హీరోష్ యాప్ తిలకించిన వారు 3లక్షల 37 వేలు

## ఎంపీ విజయసాయిరెడ్డి ప్రగతి భారత్ పౌండేషన్




విశాఖసిటీ : జగనన్న వైఎస్ఆర్ క్రికెట్ కప్ 9వ రోజు పోటీలు జరిగాయి. వివిధ క్రీడామైధానాల్లో వైఎస్ఆర్ సిపి ప్రజా ప్రతినిధులు మ్యాచ్ ను ప్రారంభించారు. వివిధ కళాశాలలో విజేతలుగా నిలిచినట్లు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల క్రీడామైధానంలో జెడ్ ఎస్సీ సింగమాంబ పై విజయసాదించింది. ఏయూ మెయిన్ గ్రౌండ్ లో జోడుగుళ్లపాలెం కింగ్స్ విజయం సాదించింది. అల్ హుబా లెవెన్, వంశీ లెవెన్, పోలమాంబకింగ్స్, డికె. టీమ్, గోవింద్ సిసి డేర్ బాయస్, ఎక్స్ సర్వీస్ మెన్ కోలనీ, సన్ని ఎలెవెన్స్, గోవింద్ ఎలెవెన్స్, స్పై బాయస్, ఎస్ విపి లెవెన్స్, ఆర్ విఆర్ టీం వన్, ఎసిపిఎం ఎలెవెన్ స్టార్, టి.ఎపి బాయస్ రాక్ స్టార్, హెచ్జెపి , ఆంటోనీ నగర్ బాయస్, కెబిట్ బాయస్, ఆదిశక్తి అమ్మ ఎకెబిటి11, డబ్ల్యుసిసి, మోర్నింగ్ ఎలెవెన్, విజయం సాధించాయి. మంగళవారం జరిగిన వైఎస్ఆర్ 2020 క్రికెట్ మ్యా చ్ ను వైఎస్ఆర్ సిపి 34 వార్డు అధ్యక్షులు పద్మావతి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల్లో



పాల్గొనడం వ్యాయామం కల్పుతుందని అన్నారు. జగనన్న, వైఎస్ఆర్ క్రికెట్ పోటీలు నగరంలో అట్టహాసంగా జరుగురుతున్నాయని, ఎంపి విజయసాయిరెడ్డి ప్రగతి భారత్ పౌండేషన్ ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతూ 98 వార్డుల కు సంబందించి యువకులు ఈ పోటీల్లో పాల్గొని పోటీ పడతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు. విశాఖ జిల్లా పూర్వ హాకీ అసోసియేషన్ అధ్యక్షులు రవిశంకర్ మాట్లాడుతూ 422 టీంలు క్రికెట్ లో పాల్గొనడం వినడం ఇదే ప్రధమం అని టోర్ని నిర్దాకులను ఎంపి విజయసాయిరెడ్డి ని అభినందించారు. పోర్టు స్టేడియంలో వైఎస్ఆర్ సిపి నాయకులు మాజీఎమ్మెల్యే డాక్టర్ మల్ల విజయప్రసాద్ పాల్గొని క్రీడాకారులకు సర్టిఫికేట్లు ను అందజేసారు.



అనంతరం మాట్లాడుతూ వైఎస్ఆర్ కప్ ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతుందన్నారు. అలాగే ఏయూ మెయిన్ క్రీడా మైధానంలో వైఎస్ఆర్ సిపి కార్యవర్గ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఎన్. కృష్ణంరాజు, పాల్గొని క్రీడాకారులను అభినందించారు. కౌంటీ క్రికెట్ స్థాయిలో ఈ పోటీలు జరుగుతున్నాయని, యువత ఎంతో ఆశక్తి దాయకంగా పోటీల్లో పాల్గొంటున్నారని, ప్రశంసించారు. కె. పైడినాయుడు, జి బలరాం, పి.వి.పరదేసీ నాయుడు తదితరులు పాల్గొన్నారు. పోటీలను పర్యవేక్షణ ఏయూ వ్యాయామ విద్యావిభాగం డైరెక్టర్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ ఆచార్య ఎన్ విజయమోహన్, విభాగం హెడ్ డాక్టర్ ఎ. పల్లవి, క్రికెట్ క్రీడాకారుడు లక్షణ్, వెల్ఫేర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య స్టీఫెన్, పాల్గొని పర్యవేక్షణ చేసారు. పిడిలు వెంకటేష్, పరిశోధకులు అశోక్, విజయ్, ఆదిలక్ష్మి, గోపి, శ్రీను, తదితర పిడిలు గ్రౌండ్ ఇన్ చార్జిలుగా వ్యవహరించారు.


# క్రాంతినగర్ సచివాలయంలో కొనసా... గుతున్న పింఛన్ల భాగోతం...?

- పచ్చనేత పుత్ర'రత్నం' పర'మహే(ష్)'శ్వరునిపై చర్యలు లేవి.......?
- సిఓ అన'కొండ'మ్మను వదిలేసిన అధికారులు...?
- పెదవి విప్పని జోన్-4 జెడ్సీ...?
- పింఛన్లు సొమ్ము కాజేస్తున్న అనర్హులు...?
- ప్రభుత్వ ఖాజానాకు భారీ చిల్లులు



గాజువాక: హిజ్రా, దివ్యాంగుల ముసుగులో కొంతమంది అనర్హులు ప్రతీ నెల లక్షల్లో పింఛన్లు సొమ్ము నొక్కేస్తు, ప్రభుత్వ ఖజానాకు భారీగా చిల్లులు పెడుతున్న భాగోతం తెలిసిందే. జోన్-4 పారిశ్రామిక ప్రాంతం జీవీయంసీ 63వ వార్డుకు చెందిన క్రాంతినగర్ సచివాలయం 1086348 లో గత రెండేళ్ళుగా జరుగుతున్న ఈ బాగోతంపై పి.డిగానీ, ఏపిడి గాని, జోన్-4జెడ్సీగానీ కనీసం స్పందించకపోవడంపై పలుఅనుమానాలు వ్యక్తంమవుతున్నాయి. గత రెండేళ్ళుగా సాగుతున్న ఈ తంతుకు ప్రధాన కారకులైన పచ్చనేత పుత్ర'రత్నం' పర'మహే(ష్)'శ్వరుడు, సిఓ అన'కొండ'మ్మ లపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం వెనుక అంతర్యం ఏమిటి..? అని ప్రశ్నిస్తున్నారు. నొక్కేసిన సొమ్ములో ఏ.పి.డి పైడితల్లికి, జెడ్సీ సింహాచలతో పాటు సచివాలయంలోని కొంతమంది సిబ్బందికి భారీగా చేరినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అనర్హులపై వేటు వేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకొని, ప్రభుత్వ సొమ్మును కాపాడవలసిన జెడ్సీ సింహాచలం తనకు ఏమీ తెలియదని, జాబితాలో చేర్చడం, తొలగించడం తమ పరిధిలోకి రాదని తప్పించుకోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి. పుత్ర'రత్నం' పర'మహే(ష్)'శ్వరుడు, సిఓ అన'కొండ' మ్మకు జెడ్సీ కొమ్ముకాస్తున్నట్లు ప్రచారం జోరుగా సాగుతున్న ఈ భాగోతంలో మొదటి నుంచి వీరు జెడ్సీతో సంఖ్యతగా మెలిగి, నొక్కేసిన సొమ్ములో సింహాభాగం జెడ్సీకి ప్రతీనెల మూటగడుతున్నారనే వాదన వినిపిస్తుంది. అందుకే వారిని బయట పడేందుకు, ఈ వ్యవహారాన్ని బయటకు పొక్కనీయకుండా సచివాలయం సిబ్బందిని తన గుప్పెట్లో పెట్టుకున్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. గత తెదేపా ప్రభుత్వ హాయం నుంచి పచ్చపార్టీకి చెందిన ప్రముఖ మహిళా నేత పుత్ర'రత్నం' పర'మహే(ష్)'శ్వరుడు, సిఓ అన'కొండ'మ్మలు కలిసి ఏపిడి, జెడ్సీలతో కుమ్మక్కై హిజ్రా, దివ్యాంగుల ముసుగులో అనర్హులను చేర్చి భారీ సొమ్ము మింగేసేందుకు తెర లేపారు. అయితే రెండేళ్ళు జరిగిన ఈ భాగోతం వైకాపా ప్రభుత్వంతో సచివాలయం వ్యవస్థ రాకతో బయటపడింది. అయినా సరే ఇప్పటికి అనర్హులను తొలగించకుండా పింఛన్లు అనర్హులకు పంపిణీ చేయడం వెనుక జెడ్సీ పాత్ర ఉన్నట్లు ప్రచారం జోరుగా సాగుతుంది. పత్రికలలో ఈ విషయం పై వరుస కథనాలు వెలువడినా జెడ్సీ చర్యలు తీసుకోకపోగా ఉన్నతాధికారులను పక్కదారి పట్టిస్తున్నట్లు తెలిసింది. జాబితాలో అనర్హులను చేర్చి, వారితో కుమ్మక్కై ప్రభుత్వ పింఛన్ల సొమ్మును పక్కదారి పట్టించి, జేబులు నింపుకున్న పచ్చపార్టీ సీనియర్ మహిళానేత పుత్ర 'రత్నం'పై కఠినంగా వ్యవహరించాలని, ప్రభుత్వ ఖజానాకు చిల్లులు చిల్లులు పెట్టినవారిపై చర్యలు తీసుకోవాలని లేని యెడల, ఈ నిర్వాహాకంపై నేరుగా వైకాపా ముఖ్యనేత విజయసాయిరెడ్డికు, జిల్లాకలెక్టరుకు, సంబంధిత మంత్రికి ఫిర్యాదు చేసేందుకు పార్టీలోనే కొంతమందితో పాటు అర్హులు, ప్రతిపక్షపార్టీలకు చెందిన కొంతమంది సిద్ధమవుతున్నట్లు తెలిసింది.

**ఏవరీ పుత్ర'రత్నం'...?....అందుకేనా... వైకాపా రంగు పులుముకున్నారు..?**



పారిశ్రామిక ప్రాంతం జోన్-4 జీవీయంసీ క్రాంతినగర్ 63వ (పాత 49)వార్డులో ఇంతవరకు నివాసం ఉంటూ, ప్రస్తుతం నగరలోని మాధవధార ప్రాంతానికి మకాం మార్చిన, గత తెదేపా హాయంలో ఒక వెలుగు వెలిగిన మహిళా నేత గారాల పట్టి పర 'మహే(ష్)'శ్వరుడే ఈ పుత్ర 'రత్నం'. అయితే తెదేపా హాయాంలో అధికారులు దీవెనలతో కంప్యూటర్ లాగిన్ ద్వారా హిజ్రా, దివ్యాంగుల ముసుగులో కొంతమందిని అనర్హులను జాబితాలో చేర్చి, వారితో

కుమ్మక్కై నొక్కేసిన నెలవారీ పింఛన్లు సొమ్మును కొంతమంది అధికారులతోవీరు బొక్కేసిన భాగోతం సచివాలయం

రాకతో బయట పడింది. దీంతో కరుడుగట్టిన తెదేపా వాదులుగా కొనసాగిన తల్లికొడుకులకు కటకటాలు తప్పవనే వాదన బయటకు రావడంతో పశ్చిమ నియోజకవర్గ వైకాపా పెద్దతలకాయను ప్రసన్న చేసుకొని రాత్రికిరాత్రే ఊసరివిల్లిలా వైకాపా రంగును పులుముకున్నారు. దీంతో ఆ విషయం అటకెక్కింది. అయితే ప్రభుత్వ ఖాజానాకు భారీ చెల్లులు పడుతున్న భాగోతం "విజభాను దిన పత్రిక" లో నిజాలు వెలుగు చూడడంతో అటు అధికారులు, ఇటు పుత్ర'రత్నం' పర'మహే(ష్)'శ్వరుడు, సిఓ అన 'కొండ ' మ్మలకు గుబులు మొదలైంది. అయితే ఈ భాగోతంపై అధికారులు ఏలా స్పందిస్తారో..?చట్టపరమైన చర్యలు ఎలా తీసుకుంటారో..?, బొక్కిన ప్రభుత్వ సొమ్మును ఏలా కక్కిస్తారో...?వేచి చూడాల్సిందే.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ★ Phone : 2564353, Fax : 0891-2569004 ★ e-mail: vijayabhanudaily@gmail.com